18 సూర్య

వ వసంతంలోకి ...

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

సోమవారం 2 సెప్టెంబర్ 2024

పేజీలు : 10

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

★మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి




బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 01):భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలని రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబిత ఇంద్రారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయని మరో రెండు రోజులు వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ వారు తెలిపారని అన్నారు. వర్షాల వల్ల తడిసిన కరెంటు స్తంభాలు విద్యుత్ తీగలు ఇనుప స్తంభాలు తాకకుండా జాగ్రత్తగా ఉండాలని ఆమె తెలిపారు. ఇంట్లో విద్యుత్తు పరికరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ముఖ్యంగా పిల్లలు వృద్ధులు బయటకు రాకుండా చూసుకోవాలని రైతులు పొలాలలో విద్యుత్ స్తంభాలు తీగలకు దూరంగా ఉండాలని ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువలు చెరువుల వద్దకు వెళ్ళద్దని కోరారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండేవారు పలు జాగ్రత్తలు తీసుకోవాలని డ్రైనేజీ కాలువలు వాగులు, వంకలు వద్దకు ప్రజలు వెళ్లకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని మాజీ మంత్రి శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి కోరారు.

భారీ వర్షాల నేపథ్యంలో

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

▶▶ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు అందుబాటులో ఉంటూ అవసరమైన సహాయ చర్యలు చేపట్టండి ▶▶ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(సెప్టెంబర్01): వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సూచించారు. నదులు, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ఎవ్వరు దగ్గరకు వెళ్ళకూడదని తెలిపారు. అదేవిధంగా చెరువులు పూర్తిగా నిండి అలుగులు పోస్తున్నందున ఎవ్వరు కూడా చెరువుల దగ్గరకు వెళ్ళకూడదన్నారు. కల్వర్టులు, బ్రిడ్జిల దగ్గరకు వెళ్ళవద్దని, దాటడానికి ప్రయత్నం చేయవద్దని తెలిపారు.అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదన్నారు.పాత ఇళ్లలో నివసిస్తున్న వారు తక్షణమే ఇంటిని విడిచి సమీపంలోని ప్రభుత్వ భవనాలు, పాఠశాలలో ఆశ్రయం పొందాలని ఆయన సూచించారు. పాత గోడల దగ్గరకు వెళ్ళవద్దని,కరంటు స్తంభాలు, వైర్లను ముట్టుకోవద్దని పేర్కొన్నారు.ముఖ్యంగా చిన్న పిల్లలను ఇంట్లోనే ఉంచండి, బయటకు రానివ్వద్దన్నారు.రైతులు తమ పంట పొలాలలో, చేలలో నిల్వ ఉన్న వర్షపు నీటిని వెంటనే తొలగించుకోవాలని తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు స్థానికంగా అందుబాటులో ఉంటూ అవసరమైన వారికి అండగా ఉండాలన్నారు. అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ అవసరమైన సహాయ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

# బీఆర్ఎస్ హయాంలో జరిగిన తప్పిదమే బీసీ హాస్టల్ల దుస్థితి

-ఐటీ,పరిశ్రమల శాఖమంత్రి శ్రీధర్ బాబు





శంషాబాద్, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 01) : శంషాబాద్ మండల పరిధిలోని పాల్మాకుల్ గ్రామంలో వున్న కస్తూబ్బా గాంధీ గురుకుల పాఠశాలలో నాణ్యమైన భోజనం లేదని అడిగితే కళ్లలో కారం చల్లుతున్నారని శుక్రవారం విధ్యార్థులు ధర్ణా చేసిన నేపథ్యంలో ఆదివారం తెలంగాణ పరిశ్రమల, ఐటీ, శాసనసభ వ్యవహారాల మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ఎమ్మేల్యే ప్రకాశ్ గౌడ్‌తో కలిసి పాల్మాకుల్ హాస్టల్‌ని సందర్శించారు. విధ్యార్ధులతో మాట్లాడి వారికున్న సమస్యలు తెలుసుకుని విధ్యార్ధులకు ఎలాంటి అసౌకర్యం వుండకుండా చూడాలి దీనికి కారణమై సమస్యపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు, జాయింట్ కలెక్టరు, డైరెక్టరు, తదితర అధికారులకు ఆదేశించారు. గత బీఆర్ఎస్ ప్రభూత్వ పాలన వల్లనే తెలంగా గురుకుల పాఠశాలలు మాస్టళ్లు వారు నేసిన నిర్లక్ష్యం వల్లనే ఇలాంటి దుస్థితి రావడాని కారణమన్నారు. కాంగ్రేస్ ప్రభూత్వంపై దుమ్మెతి పోసేముందు మీరు చేసిన తప్పిదాలను తెలుసుకోవాలని ఆమన అన్నారు. అన్ని ప్రభూత్వ పాఠశాలలకు సరియైన మౌళిక వసతులకు తగు చర్యలు తీసుకుంటామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పాల్మాకుల ఘటనపై సరియైన చర్యలు తీసుకుంటామని ఆయన ఈసందర్భంగా అన్నారరు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డైరీ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, శంషాబాద్ కాంగ్రేస్ అధ్యక్షులు గడ్డం శేకర్ యాదవ్, సంజయ్ యాదవ్, కోటేశ్వర్ గౌడ్, మహేందర్, బొబ్బిలి శేకర్, రమేశ్ కుమార్, ఆనంద్, అంజయ్య, రఫీక్, తదితర మండల కాంగ్రేస్ నాయకులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లాలో భారీ వర్షం...

▶▶ పొంగిపొర్లుతున్న వాగులు,వంకలు ▶▶ ప్రాజెక్టుల్లోకి భారీగా చేరిన నీరు ▶▶ పలు ప్రాంత్రాల్లో పర్యటించిన కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్, అధికారులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(సెప్టెంబర్01) :గత రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలతో జిల్లాలోని ప్రాజెక్టులు, చెరువులలో భారీ నీరు చేరడంతో అలుగు పారి పొంగిపొర్లుతున్నాయి. జిల్లాలోని కోటపల్లి, లక్నపూర్, జంటుపల్లి ప్రాజెక్టుల తోపాటు చెరువులన్ని నిండు కుండల మారాయి. అలుగు వెల్లి నీరు పారుతుండడంతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పి నారాయణ రెడ్డి లు ఇప్పటికప్పుడు పరిస్థితులను తెలుసుకుంటు తగిన చర్యలు తీసుకుంటున్నారు. నీరు అధికంగా ప్రవహిస్తున్న 32 ప్రాంతాలలో రోడ్లను మూసివేసినట్లు జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి తెలిపారు. జిల్లాలో నాలుగు క్విక్ రెస్పాండ్ టీంలను రెడీ గా ఉంచినట్లు చెప్పారు. అదేవిధంగా జిల్లాలో 25 ఇండ్లు పాక్షికంగా కూలినట్లు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తదితరులు ప్రజా ప్రతినిధులు కూడా వర్షాలు ఎడతెరపి లేకుండా కురుస్తున్నందున ప్రజలు అత్యవసరం అయితేనే బయటికి రావాలని కోరారు. అధికారులు అన్ని రకాలుగా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాగా జిల్లాలో సెప్టెంబర్ ఒకటో తేదీ సాధారణ వర్షపాతం 5.9 మిల్లిమీటర్లు ఉండగా జిల్లాలో 84.9 మిల్లిమీటర్లు నమోదు అయింది. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పి నారాయణ రెడ్డి లు కొడంగల్, పరిగి నియోజకవర్గాలు, జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డీవో వాసుచంద్ర వికారాబాద్, తాండూర్ నియోజకవర్గాలలో పర్యటించి తగిన చర్యలు తీసుకున్నారు.



## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01) : గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కురుస్తున్న భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకుని, జాత్రత్తగా ఉండాలని ఆయన తెలిపారు. అత్యవసరం అయితే తప్ప ఇళ్ల నుండి బయటకు రాకూడదని అన్నారు. విద్యుత్ స్తంభాలకు దూరం గా ఉండాలని, పంట పొలాల వద్ద రైతులు కరెంట్ పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లల్లో ఎవరైనా ఉంటే వేరొకచోట నివాసం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అధికారులు అందుబాటులో ఉంటూ పరిస్థితులను ఎప్పటికప్పుడూ సమీక్షిస్తూ ప్రజలకు సూచనలు, సాయం అదేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని దేవునిపల్లి గ్రామంలో చేపల వేటకు వెళ్లి ఎరుకుల శేఖర్ అనే వ్యక్తి మృత్యువాత పడ్డ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో పొంగి పొర్లుతున్న వాగుల వద్ద ప్రమాదం పొంచి విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు.

# బూత్‌కు 200 పైచిలుకు సభ్యత్వాలే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషిచేయాలి

★సభ్యత్వ నమోదు అవగాహన సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్, , కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు తుమ్మేటి వెంకట్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01): కేంద్రంలోని నరేంద్రమోది ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించి వారికి పార్టీని మరింత చేరువచేయాలని బిజెపి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్, జిల్లా కార్యదర్శి దండు శ్రీనివాస్‌గౌడ్, బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు, కిసాన్‌మోర్చా మెదక్‌జిల్లా ఇంచార్జ్ తుమ్మేటి వెంకట్‌రెడ్డిలు పార్టీ శ్రేణులకు సూచించారు. మండలంలోని 50బూత్‌లలో ప్రతి బూత్‌కు 200మందికి పైగా సభ్యత్వాలు చేయించి బిజెపి బలోపేతానికి కృషిచేయాలని వారు పేర్కొన్నారు. మాడ్గుల మండల కేంద్రంలోని వాసవి ఫంక్షన్‌హాల్లో ఆదివారం బిజెపి బూత్‌కమిటీలకు సభ్యత్వనమోదు కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బిజెపి మాడ్గుల మండల అధ్యక్షులు నల్లగాసుల పెద్దయ్యాయాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్, , కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు తుమ్మేటి వెంకట్‌రెడ్డి, బిజెపి నయోజకవర్గ కన్వీనర్ గోరటి నర్సింహ్మా, సీనియర్ నాయకులు, బూత్ కమటీల నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పార్టీ శ్రేణులకు సభ్యత్వనమోదుపై పలు సూచనలు చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కాసుల వెంకటేష్, తుమ్మేటి వెంకట్‌రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలో 77లక్షల మందికి పైగా బిజెపి సభ్యత్వం లక్ష్యంగా పార్టీ జాతీయ కమిటి రాష్ట్రకమిటికి నిర్ధేశ్యం గావించినట్లు తెలిపారు. ప్రతి బూత్‌లో 200మందికి తగ్గకుండ పార్టీ శ్రేణులంతా అంకితభావంతో సభ్యత్వనమోదును చేయిస్తే జాతీయ కమిటి లక్ష్యాన్ని సునాయసంగా అధిగమించవచ్చని చెప్పారు. అనంతరం బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గసభ్యులుగా నియమితులైన జమలాపురం రాంకిషన్‌ను బిజెపి జిల్లా, మండల నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు ఎర్కలి కాటంగౌడ్, కాస పర్వతాలు, మండల ప్రధాన కార్యదర్శి పాలకూర్ల రఘుపతిగౌడ్, ఆమనగల్లు మున్సిపాలిటి కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్, బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు గౌని మల్లేష్‌గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు నామ్ రాంరెడ్డి, సూధిని శివరాంరెడ్డి, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జమలాపురం రామకిషన్, బిజెపి, బిజెపి మోర్చాల నాయకులు యాచారం రాములుగౌడ్, జక్కుల జంగయ్యాయాదవ్, పల్లేటి జగన్, గోరేటి వెంకన్న, ఈర్లపల్లి మధు, ఈర్లపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని కలిసిన బిజెపి నాయకులు



శంకర్పల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 1) శంకరపల్లిలో బీజాపూర్ ప్యాసింజర్ తో పాటు మరో మూడు ట్రైన్లను ఆపాలని బిజెపి మండల అధ్యక్షుడు రాములు గౌడ్ మరియు మున్సిపల్ ఇన్చార్జ్ వాసుదేవ్ అన్నారు. ఆదివారం రోజున చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే రత్నం మరియు బిజెపి నాయకులతో కలిసి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని నగరంలో ఆయన నివాసంలో కలిశారు. శంకర్ పల్లి లో రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థం బీజాపూర్ ప్యాసింజర్, వాడి ప్యాసింజర్, హుబ్లీ టు సికింద్రాబాద్, ఎల్ టి టి ట్రైన్ లకు శంకర్పల్లిలో స్టాప్ చేయాలని విశ్వేశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ విషయంపై ఎంపి విశ్వేశ్వర్ రెడ్డి సానుకూలంగా స్పందించి వెంటనే రైల్వే జీఎంతో మాట్లాడి రేట్లు ఆపే విధంగా కృషి చేస్తామని తెలిపారని అన్నారు. మూడు నాలుగు రోజుల్లో రైల్వే జీఎంతో మీటింగ్ ఏర్పాటు చేసి శంకర్పల్లి రైల్వే స్టేషన్ లో నాలుగు ట్రైన్లు ఆగేవిధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, నరసింహ, బయన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులు, కుంటలవద్దకు వెళ్లవద్దు



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01): ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు చెరువులు నిండి అలుగులు పారుతున్నాయని, కుంటలు, వాగులు సైతం ఉధృతంగా ప్రవహిస్తున్నాయని ప్రజలు ఎవరు కూడా అక్కడకు వెళ్లవద్దని షాద్‌నగర్ సీఐ విజయ్‌కుమార్ అన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ.. భారీ వర్షం కారణంగా చాలా వరకు గ్రామాల్లో చెరువులు నిండాయని, కొందరు చేపలు పట్టేందుకు వెళుతున్నారని, చేపలు పట్టేందుకు, అలుగు పారడాన్ని చూసేందుకు వెళ్లకూడదన్నారు. పురాతన, పాడుబడిన ఇళ్లల్లో ఎవరు కూడా నివాసం ఉండవద్దని, ప్రత్యామ్నాయంగా ఆశ్రయం పొందేలా చూసుకోవాలన్నారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని అయ్యవారిపల్లి, నాగుపల్లి గ్రామాల వాగుల వద్ద భారీకేడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా విద్యుత్ స్తంభాలను తాకవద్దని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు చేయాలని ఆయన ప్రజలకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే నేతలు నిరుపేదలకు అండగా ఉండాలని కోరారు.

## భారీ వర్షాల నేపథ్యంలో నేడు విద్యాసంస్థలకు సెలవు

### – ఆమనగల్లు ఎంఇఓ సర్ధార్‌నాయక్

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01): తెలంగాణ వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో సోమవారం ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలన్నింటికి ప్రభుత్వం సెలవు ప్రకటించిందని మండల విద్యాధికారి సర్ధార్‌నాయక్ తెలిపారు. వర్షాల మూలంగా రహదారులు జలమయమైనందున పాఠశాలలకు వచ్చే విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడైనా ప్రైవేటు విద్యాసంస్థలు నడిపితే కఠినచర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం సెలవు వివరాలను ఆయన ఆదివారం ఒక ప్రకటనలో వివరించారు.

## ఏసిపి, సి.ఐలను సత్కరించిన బిజెపి నాయకులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01): మాడ్గుల మండలాన్ని సందర్శించిన ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు, మాడ్గుల నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జగదీష్‌లను ఆదివారం బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు తుమ్మేటి వెంకట్‌రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు నామ్ రాంరెడ్డిల ఆధ్వర్యంలో బిజెపి, బిజెపి మోర్చాల నాయకులు సత్కరించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని అప్పారెడ్డిపల్లి గ్రామసమీపంలోని లక్ష్మినర్సింహ్మాస్వామి ఆలయ ప్రాంగణంలో ఏసిపి రాజు, సి.ఐ జగదీష్‌లను వారు శాలువాలతో సత్కరించి మండలంలో నెలకొన్న పరిస్థితులను వివరించారు. పోలీసు అధికారులను సత్కరించినవారిలో బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గసభ్యులు రాంకిషన్, నాయకులు ఉన్నారు.

## చేపలు పట్టేందుకు వెళ్లి మృత్యు ఒడిలోకి



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01): చేపలు పట్టేందుకు వెళ్లిన వ్యక్తి మృత్యు ఒడిలోకి జారుకున్న సంఘటన ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని దేవునిపల్లి గ్రామంలో వెలుగు చూసింది. సీఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎరుకల శేఖర్ చేపలు పట్టేందుకు స్థానికంగా ఉన్న పల్లం చెరువులోకి వెళ్లాడని, వర్షం ఉండడంతోపాటు చెరువులోని గోతులను అంచనా వేయలేకపోవడంతో మృతి చెంది ఉంటాడని పేర్కొన్నారు. గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహాన్ని చెరువులోంచి వెతికి తీయడం జరిగిందని, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన స్థలాన్ని ఎస్ఐ బలరాం, కానిస్టేబుల్ శ్రీనివాస్‌లు పరిశీలించారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



శంషాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01) : మధ్యాహ్నా భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి వారికి 26వేల రూపాయల వేతం ఇవ్వాలని ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు ప్రభూత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 9, 10 తారీకుల జరిగే టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలని మధ్యాహ్నా భోజన కార్మికులను కోరారు. తెలంగాణ ప్రభూత్వం సెంట్రలైజేషన్ కిచెన్ విధానాన్ని వెంటనే ఉపసంహారించుకోవాలి కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు వారికి వెంటనే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు డ్రెస్ కేటాయించాలి ప్రతీ నెల 5వ తారీకుల బిల్లులు చెల్లిచాలని డిమాండ్ చేశారు. లేదంవటే ఏఐటీయూసి ఆద్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉధ్యమం చేపడుతామని ప్రభూత్వన్ని హెచ్చరించారు.

## ఆర్కపల్లిలో కూలిపడ్డ మట్టిమిద్దె – తృటిలో తప్పిన ప్రమాదం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01): గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండ కురుస్తున్న భారీ వర్షాలతో శనివారం రాత్రి మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలో నిరుపేద దళిత కుటుంబానికి చెందిన సీత లింగయ్య మట్టిమిద్దె కూలిపడింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోగా లింగయ్య ఇంటిముందు ఆవరణలో నిద్రిస్తుండడంతో తృటిలో ప్రాణాపాయం తప్పిందని స్థానికులు తెలిపారు. ఈమేరకు ఆదివారం ఉదయం బాధితుడిని ఆర్కపల్లి తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య పరామర్శించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన పలువురు నాయకులు బాధితుడిని పరామర్శించారు.

## వర్షాలతో కూలిపోయిన ఇండ్లు పరిశీలన



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01): ఆమనగల్లు మున్సిపాలిటి 14,15 వార్డుల పరిధిలో గల శివాలయం నగర్, ఉదయ్‌నగర్ కాలనీలలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మట్టి ఇండ్లు కూలిపడ్డాయి.విషయం తెలుసుకున్న మున్సిపల్ కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్ ఆదివారం మున్సిపల్ అధికారులకు, తహసిల్దార్ కార్యాలయానికి సమాచారం అందించారు. ఈ మేరకు మున్సిపల్ ఛైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ ఛైర్మన్ దుర్గయ్య, కమీషనర్ వసంత, ఆర్.ఐ చెన్న కేశవులుతో కలిసి కూలిపడ్డ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ద్వారా బాధితులను ఆదుకుంటామని వారు భరోసానిచ్చారు. అదే విధంగా శిధిలావస్థకు చేరిన ఇండ్లను కమీషనర్ వసంత పరిశీలించి అట్టి ఇండ్లలో ప్రజలు నివాసాలు ఉండకుండ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని, వర్షాలతో దెబ్బతిన్న ఇండ్లను కూల్చేందుకు అవసరమైన అనుమతులకై అధికారులకు నివేదిస్తామని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చెన్నకేశవులు, మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, మేనేజర్ సత్యనారాయణ, రామకృష్ణ, షర్ఫుద్దీన్, మహబూబ్ తదితరులున్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి



షాబాద్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01) :బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని షాబాద్ మండల కేంద్రంలో జరిగిన ఒక కార్యక్రమంలో తెలంగాణ ప్రజా చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు రాపోలు నరసింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎలక్షన్ లో ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల్లో 23 నుంచి 42 శాతానికి పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. సర్పంచ్ లకు,ఎమ్ పి టీ సి, జడ్పిటిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# అలుగుపై ఉధృతంగా ప్రవహిస్తున్న జుంటుపల్లి ప్రాజెక్ట్

- జలదిగ్బంధంలో పటేల్ చింత తండా వాసులు
- జుంటుపల్లి, ప్రాజెక్టు, కాగ్న కొకట్ వాగుల వద్ద బందోబస్తు
- పర్యవేక్షించిన ఎస్ఐ శంకర్



యాలాల మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01): మండలం పరిధిలోని భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో యాలాల పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.ఎస్ఐ శంకర్ ఆధ్వర్యంలో మండలంలో జుంటుపల్లి,శివసాగర్ ప్రాజెక్టులు రామస్వామి దేవాలయం ఉదండారావు చెరువు కొకట్,కాగ్న వాగు,అగ్గనూర్ బషీరాబాద్ తాండూర్ మార్గంలో ప్రమాద స్థాయిలో ప్రవహిస్తున్నాయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అన్నారు. యాలాల ఎస్ఐ శంకర్ మాట్లాడుతూ.... ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.గ్రామాలలో వర్షాల వల్ల ఎక్కడైనా ఏమైనా అనుకొని ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉంటే వెంటనే 100 నెంబర్ కు ఫోన్ చేయాలని సమాచారాన్ని స్థానిక పోలీస్,రెవెన్యూ ,విద్యుత్ అధికారులకు,మండల పాలన అధికారులకు,కార్యదర్శులకు గ్రామపంచాయతీ సిబ్బందికి ఇవ్వాలని కోరారు.నదులు,వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ఎవ్వరు దగ్గరకు వెళ్ళకూడదని తెలిపారు.అదేవిధంగా జుంటుపల్లి ప్రాజెక్టు అలుగుపై ప్రమాద స్థాయిలో ఉప్పొంగుతుంది ఎన్కేపల్లి, పేర్కంపల్లి గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు,పటేల్ చింత తాండ జలదిగ్బంధంలో తండవాసులు కొడంగల్ నియోజకవర్గం నాగారం,అన్నారం, రుద్రారం, స్తంభించిన రాకపోకలు ఎవ్వరు కూడా చెరువుల దగ్గరకు కాగ్న వాగు,కొకట్ బ్రిడ్జిల దగ్గరకు వెళ్ళవద్దు,దాటడానికి ప్రయత్నం చేయవద్దని తెలిపారు.అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదన్నారు.పాత గోడల దగ్గరకు వెళ్ళవద్దని, కరెంటు స్తంభాలు,వైర్లను ముట్టుకోవద్దని పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలను ఇంట్లోనే ఉంచండి, బయటకు రానివ్వద్దన్నారు.రైతులు తమ పంట పొలాలలో,చేలలో నిల్వ ఉన్న వర్షపు నీటిని వెంటనే తొలగించుకోవాలని తెలిపారు.



# రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు

- ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు
- అప్రమంతంగా ఉండాలని అధికారుల సూచన



భారీ వర్షానికి ఉప్పొంగి ప్రవహిస్తున్న కోటపల్లి వాగు.

కోటపల్లి,మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01):రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కోటపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల లోని వాగులు, కాలువలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో మండల, గ్రామాలకు చెందిన ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎక్కడికి వెళ్లాలన్నా రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కాలువలు వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో అనేక చోట్ల రాకపోకలు నిలిచిపోయాయి.కోటపల్లి నుండి వికారాబాద్ వెళ్లాలంటే వయా జిన్నారం నుంచి పోయే ప్రజలకు వయా నాగసముందర్ నుండి వెళ్లే దారిలో నాగసముందరు అలుగు వారడంతో పూర్తిగా కోటపల్లి ప్రజలు వికారాబాద్‌కు వెళ్లాలన్న దారులు వరద నీటితో స్తంభించిపోయాయి. భారీ వర్షాలకు ఎన్నారం, మోత్కుపల్లి,అన్నాసాగర్, నగసన్పల్లి, జిన్నారం తదితర ప్రాంతాల్లో భారీగా వరద నీటితో ప్రవహిస్తున్న వాగుల వల్ల జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రజలు ఎవరు కూడా అవసరమైతే తప్ప బయటకు రాకూడదని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. వాగులు కల్వర్టుల వద్ద పోలీసులు భద్రత చర్యలలో గస్తీ నిర్వహిస్తున్నారు.

## చెరువుల్లో అక్రమ నిర్మాణాలను తొలగించాలి

- బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి జి. నాగేందర్ గౌడ్



వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01): హైడ్రాను వికారాబాద్ జిల్లా కు విస్తరించాలని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి జి. నాగేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలోని శివసాగర్ చెరువు శిఖంలో వెలసిన అక్రమంగా వెంచర్లు, ఫామ్ హౌస్ తదితర నిర్మాణాలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. పరిగి లోని 28 ఎకరాలలో విస్తరించి ఉన్న కొత్త చెరువు నేడు 4 ఎకరాలకే పరిమితమైందన్నారు. ముఖ్యమంత్రి, స్పీకర్ ఇద్దరు ఈ జిల్లా కు చెందిన వారు ఉన్నందుకు ఇక్కడ కూడా ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు. హైడ్రా తొలగించిన చాలా వాటిల్లో పేద ప్రజలు ఉన్నారని, వారికి బిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని చెప్పారు. త్వరలో జరిగే స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ అత్యధిక స్థానాలలో గెలుపొందుతుందని చెప్పారు. పార్టీ గ్రామ స్థాయిలో బలంగా ఉందన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున ప్రభుత్వం అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు.

## దోమ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- దోమ ఎస్ఐ ఆనంద్ కుమార్



దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల దోమ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదివారం స్థానిక ఎస్సై ఆనంద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ అనంద్ కుమార్ మాట్లాడుతూ.. భారీ వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చేపల వేటకు వాగులు ,కుంటలు,చెరువుల వద్దకు వెళ్లవద్దని అన్నారు. వాగులు, కుంటలు, చెరువులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో వాటిని దాటే ప్రయత్నాలు చేయొద్దని హెచ్చరించారు. అత్యంత అవసరం మాకు సమాచారం ఇవ్వాలి లేదంటే 100 కాల్ చేయ్యాలి అన్నారు. అదేవిధంగా గ్రామాల్లో ఇండ్లలో ప్రజలు ఎలక్ట్రానిక్ వస్తువులు, విద్యుత్ స్థంబాలు తాకకుండా జాగ్రత్తలు పాటించాలని, పిల్లలను రోడ్లపైకి వెళ్లకుండా చూసుకోవాలని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఎవరు ఉండకూడదని సూచించారు.

# భారీ వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్

పరిగి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల పరిగి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదివారం స్థానిక ఎస్సై సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. భారీ వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాగులు, చెరువుల వద్దకు వెళ్లవద్దని అన్నారు. వాగులు, చెరువులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో వాటిని దాటే ప్రయత్నాలు చేయొద్దని హెచ్చరించారు. అదేవిధంగా గ్రామాల్లో ఇండ్లలో ప్రజలు ఎలక్ట్రానిక్ వస్తువులు, విద్యుత్ స్థంబాలు తాకకుండా జాగ్రత్తలు పాటించాలని, పిల్లలను రోడ్లపైకి వెళ్లకుండా చూసుకోవాలని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఎవరు ఉండకూడదని సూచించారు. అత్యవసర సమయంలో డయల్ 100కు ఫోన్ చేయాలని సూచించారు.



### నేడు మేడ్చల్ జిల్లాలో

# అన్ని విద్యా సంస్థలకు సెలవు

- జిల్లా కలెక్టర్ గౌతం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01): మేడ్చల్ జిల్లాలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నందున వాతావరణ శాఖ హెచ్చరికల కారణంగా నేడు సోమవారం మేడ్చల్ జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లుగా జిల్లా కలెక్టర్ గౌతం తెలిపారు.అట్టి విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు గమనించాల్సిందిగా తెలిపారు.

## నేడు ప్రజావాణి రద్దు: జిల్లా కలెక్టర్ గౌతం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01): భారీ వర్షాల కారణంగా జిల్లా యంత్రాంగం అప్రమత్తమై రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్నందున నేడు సోమవారం జిల్లా కలెక్టరేట్ నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమంను రద్దు చేస్తున్నట్లుగా జిల్లా కలెక్టర్ గౌతం ప్రకటించారు. ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్



ధారూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01): మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్ మండల ప్రజలకు సూచించారు. మండల పరిధిలోని కోట్ పల్లి వాగు ఉధృతంగా ప్రవహించడంతో నాగసముందర్ వైపు వెళ్లే రాకపోకలు నిలిచిపోయాయి. ఆదివారం కోట్ పల్లి ప్రాజెక్టు వద్ద ఉన్న వాగును అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు ప్రపం చంగా ఉండాలని సూచించారు. ప్రజలు వాగులు దాటే ప్రయత్నం చేయకూడదని వారు తెలిపారు. అధికారులు కూడా అప్రమత్తంగా ఉండి ప్రజలకు సూచనలు ఇస్తూ ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. వీరితోపాటు ఆర్డీవో వాసు చంద్ర, తహసిల్దార్ సాజిదా బేగం,ఎంపీడీవో నర్సింలు, కోట్ పల్లి తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో డానిల్, ఎంపీ ఓ షఫీ ఉల్లా ఖాన్, ఎస్సై వేణుగోపాల్ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు మహబూబ్, శ్రీనివాస్, బాల్రాజ్, తిరుపతి తదితరులు ఉన్నారు.

## విద్యుత్‌షాక్‌తో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు మృతి





ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్, 01): విద్యుత్‌షాక్‌తో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధి కొండాపూర్‌లో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మంకు చెందిన శ్రీనివాసరావు(48) కొండాపూర్ విజ్ఞాన్ ప్రభోదనంద పాఠశాలలో ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తూ క్యాంపస్‌లో తనకు కేటాయించిన క్వార్టర్‌లో ఉంటున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఆదివారం సెలవు కావడం, ఎడతెరిపి లేని వర్షాలతో ఉదయం అల్పాహారం ముగించుకొని తను నివాసం ఉంటున్న క్వార్టర్‌పై వర్షపు నీరు తొలగించడానికి వెళ్లడంతో విద్యుత్ షాక్ తగిలి అక్కడిక క్కడే మృతి చెందినట్లు తెలిపారు. సాయంత్రం మరో ఉపాధ్యాయుడు గమనించి యాజమన్యానికి, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి అనంతరం పోస్టుమార్గం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్యం, కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సైదులు తెలిపారు.

# బీజేఎంసీ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**– అధ్యక్షుడిగా అంకం శ్రీనివాస్‌నేత**



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01) : పద్మశాలీలు అందరూ కలిసి ఒక్కతాటిపైకి వచ్చి రాజకీయ, ఆర్థిక, సామాజిక ఎదుగుదలకు కృషి చేయాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ వీవర్ సెల్ ప్రధాన కార్యదర్శి అంకం శ్రీనివాస్‌నేత అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆరె మైసమ్మ దేవాలయం సమీపంలోని ఫంక్షన్ హాల్లో శనివారం కార్పొరేషన్ పరిధిలోని పద్మశాలీల సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అంకం శ్రీనివాస్ మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన పద్మశాలి సంఘం మొదటి అధ్యక్షుడిగా తనను ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. బీజేఎంసీలో పద్మశాలీ సంఘం అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో పద్మశాలి కులస్తుల కోసం ఎలాంటి భవనం లేదని గుర్తు చేశారు. త్వరలోనే ఎమ్మెల్యే, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రిని కలిసి బీజేఎంసీలో పద్మశాలి కులస్తులకు భవనానికి స్థలాన్ని, నిర్మాణానికి నిధులను కేటాయించాలని కోరుతామన్నారు. దీంతో పాటు సమాజంలో పద్మశాలి కులస్తులు రాజకీయంగా వెనుక పడ్డారని వీలైనంత మంది రాజకీయంలోకి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గద్దె శంకరయ్య, శిరందాసు ఉదయ్‌కుమార్, కోశాధికారులు, శిరందాసు బుచ్చయ్య, బొమ్మ రెడ ్డయ్య, గాజుల రమేష్, కాటబత్తిన లక్ష్మీ నర్సయ్య, శిరందాస్ సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాపోలు అశోక్, అంకం గోపాల్, కార్య నిర్వాహణ సభ్యులు గాజుల పాండు, గాజుల చంద్రశేఖర్, గాజుల అనంతస్వామి, గూడూరి సురేష్, బాబండ్ల రవి, కందుల మల్లికార్జున, నక్క రమేష్, నన్న రమేష్, పల్నాటి మల్లికార్జున వెంకటేష్, సలహదారులుగా గజం నర్సింహ్మ, కర్నాటి మనోహర్, పల్నాటి నర్సింగ్‌రావు, బక్క రమేష్, మంగళంపల్లి సతీష్, ఎక్కలా దేవి యాదగిరి, దాసరి నాందేవ్, ఇటికల నర్సింగ్, పద్మశాలి సంఘం యువజన అధ్యక్షుడిగా దాసరి రమేష్, ఉపాధ్యక్షుడిగా ఆనందం కౌశిక్, ప్రధాన కార్యదర్శి అంకం లోకేష్, సభ్యులుగా చెట్టి అశోక్, ముర్రి ముర్రి సంతోష్, ధ్యావనపల్లి మధు, సలహదారులుగా తుమ్మిశెట్టి ప్రసాద్, యామిని జంగయ్య, బావండ్ల నవీన్‌కుమార్, గంజి శ్రీనివాస్, కర్నాటి నవీన్ తదితరులు ఎన్నికయ్యారు.



ఫోటో 02 : నూతనంగా ఎన్నికైన సభ్యులు

# హెచ్.సి మల్లయ్య కుటుంబానికి బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సహాయం

▶▶ హెచ్.సి మల్లయ్య చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ జడ్పిటిసి దశరథ్‌నాయక్, మాజీ సర్పంచ్ లక్ష్మినర్సింహ్మారెడ్డిలు ▶▶ పార్టీ శ్రేణులతో కలిసి బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రూ.32వేల ఆర్థిక సహాయం అందజేత ▶▶ మల్లయ్య కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో రూ. 30వేల ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01):కడ్తాల్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తూ గుండెపోటుకు గురై ఆగస్టు 21న మృతిచెందిన మల్లయ్య కుటుంబానికి భారత రాష్ట్రసమితి ఆధ్వర్యంలో 32వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మేరకు ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో కడ్తాల్ తాజా మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్‌నాయక్, తాజా మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డిలు స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి హెడ్‌కానిస్టేబుల్ మల్లయ్య చిత్రపటం వద్ద నివాళులర్పించి కుటుంబానికి 32వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి, మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ మల్లయ్య విధి నిర్వాహణలో ప్రజలతో మమేకమై కడ్తాల్ మండలంలో మంచి పేరు తెచ్చుకున్నారని గుర్తుచేశారు. ఆయన విధి నిర్వహణలో గుండెపోటుకు గురై ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని వారు విచారం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏసిపి రంగనాథ్, కడ్తాల్ సి.ఐ శివప్రసాద్ , ఎస్.ఐ వరప్రసాద్,పిఏసిఎస్ చైర్మన్ వెంకటేష్ , మాజీ వైస్ ఎంపిపి ఆనంద్, బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు శారదా బిచ్య లాయక్‌అలీ, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో హెడ్‌కానిస్టేబుల్ మల్లయ్య చిత్రపటం వద్ద నివాళలర్పించి ఆయన కుటుంబానికి 30వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిచ్యనాయక్, వెంకటేష్ జాహంగీర్‌అలీ, చందులాల్, జగన్, రవి తదితరులు పాల్గొన్నారు.

# మరిది పెళ్లికి ఆటోలో వెళ్లి ఆభరణాలు బ్యాగ్ మర్చిపోయిన బాధితురాలు

★మీర్పేట్ పోలీసులు వెనువెంటనే సేదించి అభరణాల బ్యాగును అందజేశారు ★పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసిన బాధితురాలు

బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 01): మరిది పెళ్లికి వెళ్తూ ఆటో లో అభరణాల బ్యాగు మరిచిపోయిన బాధితులకు మీర్పేట్ పోలీసులు వెనువెంటనే సేదించి అభరణాల బ్యాగును ఏసీబీ కాశిరెడ్డి చేతుల మీదగా బాధితులకు అందజేశారు. వివరాల్లోకి వెలితే బాధితురాలు ఫిర్యాదు మేరకు మీర్పేట్ సీ ఐ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెల్లడించిన వివరాలు బుధవారం (28 8 2024) నాడు ఉదయం కేశపాగ స్వర్ణలత నివాసం గోడెకి కబర్, గోషామహల్ తన బంగారు ఆభరణాల గల బ్యాగును తన దగ్గర పెట్టుకొని ఆమె మరిది పెళ్లి నందనవనంలో ఉన్నందున గోషామహల్లో కిరాయికి ఆటో మాట్లాడుకుని నందనవనంలో దిగి ఆటో కిరాయి డబ్బులు ఇచ్చి ఆటోలు తన బంగారు ఆభరణాలు గల బ్యాగును మర్చిపోయింది అని తెలపడం జరిగిందన్నారు. ఫిర్యాదు రాగా ఏసిపి వనస్థలిపురం ఆదేశాల మేరకు, మీర్పేట్ ఇన్స్పెక్టర్ మరియు డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఆదేశాల మేరకు మీర్పేట్ క్రైమ్ సిబ్బంది వెనువెంటనే స్పందించి సీసీ కెమెరాలు పరిశీలించి ఆటో నెంబరు కనిపెట్టి ఆటో అతని పిలిపించి బంగారు ఆభరణాలు గల బ్యాగును సేదించి ఏసిపి వనస్థలిపురం పి. కాశిరెడ్డి చేతులమీదుగా ఫిర్యాదుదారురాలుకి అప్పజెప్పినారు. సకాలంలో స్పందించి బంగారు



ఆభరణాలను తిరిగి అప్పజెప్పిన మీర్పేట్ పోలీసు వారికి ఫిర్యాదుదారురాలు, వారి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేసి ధన్యవాదాలు తెలిపినారు . అదేవిధంగా ఎసిపి వనస్థలిపురం కాశిరెడ్డి మీర్పేట్ క్రైమ్ సిబ్బందిని, అభినందించారు. మీర్పేట్ పోలీస్ సిబ్బందితోపాటు ఎస్ఐ సుధాకర్ ఉన్నారు.

# ఇంద్ర హిల్స్ కాలనీ నూతన అధ్యక్షుడిగా సోమయ్య ఎన్నిక



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 01):5వ డివిజన్ ఇంద్రహిల్స్ కాలనీ నూతన అధ్యక్షుడిగా సోమయ్య ఎన్నిక. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఐదవ డివిజన్ ఇంద్రహిల్స్ కాలనీ అధ్యక్షులుగా ఎన్నికైన సోమయ్యను కాంగ్రెస్ పార్టీ ఐదవ డివిజన్ అధ్యక్షులు ఏదుల్ల ప్రతాప్ రెడ్డి తదితరులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్ నాయక్, పుల్లారెడ్డి, జంగయ్య, యాదిరెడ్డి, నరసింహ గౌడ్, రామ్ రెడ్డి, రామ చందర్ నాయక్, సతీష్ రెడ్డి, శీను నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

## మాడ్గుల నూతన సి.ఐ జగదీష్‌కు మాజీ ఉపసర్పంచ్ సత్కారం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01): మాడ్గుల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా శనివారం బాధ్యతలు చేపట్టిన జగదీష్‌ను మాడ్గుల తాజా మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు కాంగ్రెస్ నాయకులతో కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల అధుపులో ప్రత్యేక శ్రద్ధ చూపాలని సి.ఐ ని కోరారు. సి.ఐ ని సత్కరించినవారిలో కాంగ్రెస్ నాయకులు పల్లె జంగయ్యగౌడ్, బావండ్లపల్లి నర్సింహ్మ ఉన్నారు.

## సుద్ధపల్లి వాగును పరిశీలించిన ఇబ్రహీంపట్నం ఏసిపి కేపివి రాజు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01): మాడ్గుల మండల వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలతో ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండ ఆదివారం మండల పరిధిలోని సుద్ధపల్లి వాగును ఇబ్రహీంపట్నం ఏసిపి కె.పి.వి రాజు సందర్శించారు. ఈ సందర్భంగా వాగులో వరదనీటి ఉధృతిని మాడ్గుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జగదీష్‌తో కలిసి ఆయన పరిశీలించారు. వరదనీటిని ఎప్పటికప్పుడు పరిశీలించి ప్రజలు, వాహనదారులకు ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండ పకడ్బందీ చర్యలు చేపట్టాలని సి.ఐకి సూచించారు. ఏసిపి వాగును సందర్శించిన సమయంలో సి.ఐ జగదీష్, పోలీసు ఉద్యోగులు ఉన్నారు.

## చిన్నప్పటి నుంచే స్త్రీలను గౌరవించేలా తీర్చిదిద్దాలి

**– చైతన్య పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు అనీష్ సుల్తానా**



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01) : సమాజంలో స్త్రీలపై జరుగుతున్న అరాచకాలను అరికట్టాలంటే మహిళల ఔన్నత్యాన్ని తెలియజేయాల్సిన అవసరం ఉందని హైదర్‌షాకోట్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో నార్సింగి సైబర్ క్రైం, షీటీమ్ బృందం స్త్రీల రక్షణ, సామాజిక మాధ్యమాల ప్రభావంపై ముర్లిగౌడ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ అనీస్ సుల్తానా మాట్లాడుతూ.. సైబర్ బెదిరింపు విద్యార్థులపై వినాశకరమైన ప్రభావాన్ని చూపుతుందని, ఇది నిరాశ, ఆందోళన, ఆత్మహత్యకు దారి తీస్తుందని తెలిపారు. సామాజిక మాధ్యమాలకు బానిసలు కాకుండా అడ్డదారిలో వెళ్లకుండా సరైన దారిలో వెళ్లాలని సూచించారు. స్వీయ నియంత్రణ, స్వీయ క్రమశిక్షణ ద్వారానే దీన్ని అరికట్టవచ్చన్నారు. ఎక్కడైతే మహిళలకు, విద్యార్థులకు భద్రత కల్పించబడుతుందో అలాంటి పాఠశాలలు సమాజంలో అభివృద్ధి చెందుతాయని తెలిపారు. చిన్నారులు మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని వ్యాఖ్యానించారు. తల్లిదండ్రుల బాధ్యత కూడా ఎంతైనా ఉందని తెలిపారు. సమాజంలో మహిళలకు విద్యార్థినిలకు సురక్షితమైన వాతావరణాన్ని, భరోసాను అందించాలని అన్నారు. అనైతిక చర్యలకు చెక్ పెట్టాలని విద్యార్థులలో చైతన్యం రావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కో ఆర్డినేటర్ సురేష్, ఎగ్జిక్యూటివ్ డీన్ సుగుణాకర్, ఆర్ఐ అనిత, జోన్ కో ఆర్డినేటర్ రాజ్‌కుమార్, డీన్ శంశీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# మహిమాన్విత క్షేత్రం పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయం

- చిన్న జాతరకు ముస్తాబైన పాంబండ రామలింగేశ్వర ఆలయం
- స్వయంగా రాముడు ప్రతిష్టించిన శివలింగం
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01)ఃకుల్కచర్ల మండలం బండవెల్కిచర్ల, గ్రామంలో నెలకొన్న పవిత్రమైన, ఆధ్యాత్మిక పుణ్య క్షేత్రమే పాంబండ రామలింగేశ్వరా ఆలయం, భక్తుల కోరికలు తీర్చే రామలింగేశ్వర స్వామికి శ్రావణమాస చివరి సోమవారం జరిగే బ్రహ్మోత్సవాలకు ఆలయ అధికారులు అన్ని విధాల ఏర్పాట్లు చేశారు. కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. ఏకశిలా పర్వతంగా పేరుగాంచిన పాంబండ క్షేత్రం ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎత్తయిన కొండల నడుమ ఉండటం వల్ల అందరినీ ఆకర్షిస్తూ కనువిందు చేస్తుంది.

★ ఇది ఆలయ చరిత్ర....

పాంబండ దేవాలయానికి ఘనమైన చరిత్ర ఉంది. సూమారు కిలోమీటరు విస్తీర్ణంలో వెలసిన ఏకశిల పాము ఆకారంలో మెలి తిరిగి ఉంటుంది. ఈ పాము–బండనే క్రమంగా పాంబండగా పిలువబడుతోంది. ఈ ఆలయానికి సంబంధించి స్థానికంగా ఒక కథ ప్రచారంలో ఉంది. త్రేతాయుగంలో రావణ సంహారం తరువాత బ్రహ్మ హత్యాపాపం నుంచి విముక్తి కోసం కోటి లింగాలను స్థాపించాలని శ్రీరాముడికి మహర్షులు సూచిస్తారు. అందులో భాగంగానే పాంబండపైన శ్రీరాముడు స్వయంగా లింగాన్ని స్థాపించి పూజించాడని అంటారు. అందుకే ఇక్కడ శివుడిని రామలింగేశ్వరుడని పిలుస్తారు. ఆలయం పక్కనే రామలక్ష్మణుల దేవాలయం ఉంది. మొదట్లో పాంబండ ఒక పెద్ద ఏకశిల. కానీ కాలక్రమంలో అది రెండుగా చీలిపోయింది. ఒక పెద్ద పాము బండ మధ్యలో నుంచి వెళ్లడంతో అది చీలిపోయిందని చెప్పుకుంటారు. ఈ బండ వెనుక భాగంలో పుట్టు లింగం ఉంది. ఇది ప్రతీ సంవత్సరం కొద్దికొద్దిగా పెరుగుతుందని భక్తుల నమ్మకం. ఆలయం పక్కనే భ్రమరాంబదేవీ ఆలయం ఉంటుంది. దానికి ముందు భాగంలో ఆంజనేయస్వామి విగ్రహం ఉంటుంది. ఈ బండకు వెనుక ఉన్న చర్ల అనే ఊరు క్రమంగా బండ వెనుక చర్లగా పిలువబడేదని, క్రమంగా అది బండవెల్కిచర్లగా రూపాంతరం చెందిందని తెలుస్తోంది.




శ్రీరాముడు ప్రతిష్టించిన శివలింగం.

★ గుండం (కోనేరు) విశిష్టత...

పాంబండపై ఉన్న గుండంలో నీటికి చాలా ప్రాముఖ్యత ఉన్నది. భక్తులు సైతం గుండం నీటిని విశిష్ఠతగలదిగా విశ్వసిస్థారు. అంతపెద్ద బండ మధ్యలో వెలసిన ఈ కోనేరులో ఎల్లప్పుడూ నీరు పుష్కలంగా ఉంటుంది. శ్రీరాముడు స్వయంగా లింగాన్ని ప్రతిష్ఠించినప్పుడు లింగాన్ని అబిషేకించడానికి నీరు అవసరమైన సమయంలో తన బాణంతో బండపై గుండాన్ని సృష్ఠించి ఆ నీటితో అబిశేకం చేశారని పురాణాలు చెప్తున్నాయి. అందుకే ఈ గుండం ఎప్పుడూ ఎండిపోదు. ఈ గుండంలో స్నానం చేస్తే దీర్ఘకాలిక వ్యాదులు నయం అవుతాయని పోలాల్లో, పశువులపై, ఇళ్ళపై ఈ నీటిని చల్లడం వల్ల ఎలాంటి అరిష్ఠాలైనా తొలగిపోతాయని ప్రజల నమ్మకం.

★ మెత్తగా ఉండే శివలింగం....

శివలింగం రాయితో ఉన్నా కూడా తాకగానే మెత్తగా అనిపిస్తుంది అందుకే చాలా మంది భక్తులు దేవాలయంలో దిల్వార్చనలు, అభిషేకాలు చేసిన అనంతరం శివలింగానికి తలకు ఆనిచ్చి తమ కోరికలను నేరుగా స్వామి వారికి చెప్పుకుంటారు.


సీతారాముల విగ్రహాలు.

**అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం**
**ఃఆలయ కార్యాలయం అధికారి సుధాకర్**



నేటి నుంచి ప్రారంభమ య్యే జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. దేవాలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక వసతులు కల్పి స్తున్నాం. ముఖ్యంగా తాగునీటి సమస్య రాకుండా చూస్తున్నాం. పోలీసుల పర్యవేక్షణలో ఉత్సవాలు కొనసాగుతాయి. పుష్కరిణి దగ్గర ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చుట్టూ ఇనుప తీగలను ఏర్పాటు చేయించాం.

# త్వరలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య
- నవాబుపేట్ పిహెచ్‌సిని సందర్శించిన ఎమ్మెల్యే

నవాబ్‌పేట్,మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01):త్వరలోనే మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నూతన భవన నిర్మాణం చేస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు.ఆదివారం ఆయన మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....హాస్పటల్ పాత బిల్డింగ్ కావడంతో గత కొన్ని రోజులుగా వర్షాల కారణంగా ఉరవడంతో డాక్టర్లు, సిబ్బంది దస్టుబిన్లు పెట్టి ఇబ్బంది పడుతున్నారని, హాస్పిటల్ కొత్త బిల్డింగ్ కోసం ప్రభుత్వానికి ప్రపోజల్ పంపినని అది రాగానే కొత్త బిల్డింగ్ కట్టిస్తామని తెలిపారు.అదే విధంగా మండల పరిధిలోని మినేపల్లి కలాన్ గ్రామానికి మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి అకాల మరణం చెందడాని తెలుసుకున్న ఎమ్మెల్యే కాలే యాదయ్య నర్సింహ్మారెడ్డి మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం చెప్పారు.ఆయన వెంట పోలీస్ రాంరెడ్డి,నాగిరెడ్డి, తదితరులున్నారు.


నవాబుపేట్ పిహెచ్‌సిని సందర్శించిన ఎమ్మెల్యే యాదయ్య.

# పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

- టీజీఈ జెఏసి చైర్మన్,జిల్లా టీఎన్జీవోఎస్ అధ్యక్షులు ఎం.శివకుమార్

వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01)ః ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని టీజీఈ జెఏసి చైర్మన్,జిల్లా టీఎన్జీవోఎస్ అధ్యక్షులు ఎం.శివకుమార్ అన్నారు.ఆదివారం వికారాబాద్ జిల్లాలో జిల్లా టీజెఈ (జాయింట్ యాక్షన్ కమిటీ)ఆధ్వర్యంలో సీపీఎస్ విమోచన దినోత్సవం సందర్భంగా వివిధ సంఘాలకు చెందిన ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు పెద్దఎత్తున నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా టీజీఈ జెఏసి చైర్మన్,జిల్లా టీఎన్జీవోఎస్ అధ్యక్షులు ఎం.శివకుమార్ మాట్లాడుతూ....సిపిఎస్ ని రద్దు చేసి ఓపిఎస్ ని పునరుద్ధరించాలని, ఈ సిపిఎస్ ఉద్యోగుల పాలిట శాపంగా మారిందని, ఈ సీపీఎస్ మహమ్మారి వల్ల ఉద్యోగుల కుటుంబాలు రోడ్డు పాలు అవుతున్నారని,చాలా మంది ఉద్యోగులు విధి నిర్వహణలో మరణించిన వారి కుటుంబానికి రెండు వేలు పెన్షన్ కూడా రావట్లేదు అని, ఎవరైనా ఉద్యోగి రిటైర్డ్ రూ.1500/,1300/ పెన్షన్ వస్తుందని కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సీపీ ఎస్ నీ ప్రభుత్వం వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తీసుకురావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దీనిపై వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా దీనిని ప్రస్తావించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి అజ్మత్ పాషా,అసోసియేట్ అధ్యక్షులు నర్సింలు, ట్రెజరర్ రమేష్, వైస్ ప్రెసిడెంట్ హీరలాల్ కార్యవర్గ సభ్యుడు హాజి,నాయకులు రత్నం, వారి కార్యదర్శి, పిఆర్‌టియు అధ్యక్షులు చంద్ర శేఖర్, నాల్గవతరగతి సంఘ వైస్ ప్రెసిడెంట్ బాలకృష్ణ ,పంచయత్ సెక్రటరీ సంఘం సభ్యులు మధుకర్ ,రాం విహార్ గెజిటెడ్ సంగ అధ్యక్షులు, పెన్షనర్స్ సంగ అధ్యక్షులు, అటవీశాఖ సంఘం అధ్యక్షులు తదితర సంగ నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.




# ప్రజలు ఎవరూ కూడా వాగులు,వంకల దగ్గరికి వెళ్లోదు

- వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్
- వికారాబాద్, ధారూర్ మండలాల్లో పర్యటించిన అదనపు కలెక్టర్


నాగసముందర్ కల్వర్టును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్,తదితరులు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(సెప్టెంబర్01)ః ప్రజలు ఎవరూ కూడా వాగులు,వంకల దగ్గరికి వెళ్లోద్దని,వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ సూచించారు.ఆదివారం ఆయన జిల్లాలో వర్షాలు నిరంతరంగా కురుస్తున్న సందర్భంగా వికారాబాద్ మండల పరధిలోని ధన్నారం కల్వర్టు,ధారూర్ మండలం నాగసముందర్ కల్వర్టులను పరిశీలించారు.భారీ వర్షాల నేపథ్యంలో వర్షా ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రజలేవ్వరూ కుడా చెరువుల దగ్గరకు వెళ్ళారాదని, రానున్న రెండు రోజులు భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉందని, ప్రజలు అందరు అప్రమత్తం గా ఉండాలని, ఏదైనా అత్యవసరమైతే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని మండల అధికారులను ఆదేశించారు. ఆయన వెంట వికారాబాద్ ఆర్డీఓ వాసుచంద్ర,వికారాబాద్,ధారూర్ తహసీల్దార్లు లక్ష్మీనారాయణ, షాజీదాబేగం,ధారూర్ ఎంపిడిఓ నర్సింలు,ధారూర్ ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్,సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# అక్రమ వసూళ్ళకు ఆల్పడుతున్న బిగ్ టివి రిపోర్టర్ ఫయాజ్ అరెస్ట్

▶▶ రిపోర్టర్ ముసుగులో మామూలు వసూళ్లనెలకు 5 లక్షలు కావాలని డిమాండ్ ▶▶ పేరుకు రిపోర్టర్ చేసేది మామూళ్ల వసూలు

▶▶ బాధితుల ఫిర్యాదుతో బిగ్ టివి రిపోర్టర్, అతని అనుచరుల అరెస్ట్ – రిమాండ్‌కు తరలింపు



కొత్తూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01): రిపోర్టర్ ముసుగులో అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి కటకటాల్లోకి పంపిన ఘటన కొత్తూర్ మండలంలో చోటుచేసుకుంది. కొత్తూర్ సి.ఐ నర్సింహ్మారావు తెలిపిన వివరాల ప్రకారం కొత్తూర్ మండలం ఇన్ముల్‌నర్వ గ్రామానికి చెందిన బిగ్ టివి రిపోర్టర్ ఎం.డి ఫయాజ్ అలియాస్ ఫయాజ్ మునవర్ (30) అనే నిందితుడు గతంలో తొలివెలుగు, 4 టివి , రాజ్‌టివి రిపోర్టర్‌గా పనిచేస్తూ జె.పి దర్గాలోని కాంట్రాక్టర్లు, సబ్‌కాంట్రాక్టర్లు, వ్యాపారస్తులు, స్కూళ్ళ యాజమాన్యంతో పాటు పలువురు కంపెనీల యజమానులను బెదిరింపులకు గురిచేస్తూ నెలవారి మామూళ్ళ వసూలు చేసేవాడని తెలిపారు. బాధితుల ద్వారా విషయం తెలుసుకున్న ఆయా ఛానెళ్ళ యాజమాన్యం ఫయాజ్‌ను విధుల్లోనుండి తొలగించడంతో అతనే స్వతహాగా ఓ యూటూబ్ ఛానెల్ పెట్టి ఇన్ముల్‌నర్వ గ్రామానికి చెందిన మీర్జా షౌకత్, సదాక్ అలియాస్ మహ్మద్ సాదిక్, ఎం.డి అర్షద్, ఎం.డి జమీల్‌అన్సారి మరికొందరితో కలిసి వర్గం ఏర్పాటుచేసుకొని ప్రజలు, వ్యాపారస్తులు, కాంట్రాక్టర్‌లు, సబ్‌కాంట్రాక్టర్‌లు, స్కూళ్ళ యాజమాన్యాల నుండి యధావిధిగా నెలవారి మామూళ్ళ వసూళ్ళకు పాల్పడేవాడని సి.ఐ వివరించారు. కాగా ఇటీవల బిగ్ టివి రిపోర్టర్‌గా చేరిన ఫయాజ్ తన పద్ధతి మార్చుకోకుండ యాధావిధిగా అక్రమవసూళ్ళకు పాల్పడేవాడని, జె.పి దర్గా సబ్ కాంట్రాక్టర్‌లు అయిన హబీబ్, సయ్యద్ రఫీక్, నవాజ్, సయ్యద్ మహమూద్, సయ్యద్ అమ్జద్, అమ్జద్‌ల వద్ద 10వేలు, 20వేల రూపాయల వరకు అక్రమ వసూళ్ళు చేసినట్లు సి.ఐ తెలిపారు. అంతేగాకుండ ఏకమొత్తంలో 5 లక్షల రూపాయలు ఫయాజ్ అతని అనుచరులు డిమాండ్ చేయగా సబ్ కాంట్రాక్టర్లు ఒప్పుకోకపోవడంతో ఆగస్టు 30న వారిపై ఫయాజ్ , అతని అనుచరులు కట్టెలు, చెక్కలు, చాకులు, , బజ్జీలు వేయించే జాలితో విచక్షణ రహితంగా కొట్టి గాయపరిచినారని సి.ఐ వివరించారు. ఈ విషయమై బాధితుడు రఫీక్ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి పరారీలో ఉన్న నిందితుల కొరకు ప్రత్యేక బృందాలతో గాలిస్తుండగా ఆగస్టు 31న సాయంత్రం 5–20 గంటలకు నిందితులు ఫయాజ్ అలియాస్ యం.డి ఫయాజ్ మునవర్‌తో పాటు మీర్జా షౌకత్, సదాక్ అలియాస్ మొహమ్మద్ సాదిక్, యండి అర్షద్, యం.డి జమిల్‌అన్సారిలను అరెస్ట్‌చేసి ఆదివారం రిమాండ్‌కు తరలించినట్లు సి.ఐ నర్సింహ్మారావు తెలిపారు.

# పొంగిపొర్లుతున్న మెడిగడ్డ– శంకర్‌కొండ కత్వ వాగు

▶▶ ప్రమాదాల నివారణకు రాకపోకలు నిలిపేసిన ఆమనగల్లు ఎస్.ఐ వెంకటేష్ ▶▶ అసంపూర్తి వంతెనతో ప్రతి యేటా వర్షాకాలంలో ఇబ్బందులు తప్పడం లేదంటున్న స్థానికులు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01): ఆమనగల్లు మండల వ్యాప్తంగా గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో మండల పరిధిలోని మేడిగడ్డ – శంకర్‌కొండ గ్రామపంచాయతిల మధ్య కత్వ వాగు పొంగిపొర్లుతున్నది. ఈ మేరకు ప్రజలు, వాహనదారులు ప్రమాదాల బారినపడకుండ ఆదివారం ఆమనగల్లు ఎస్.ఐ వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు స్థానిక గిరిజన నాయకులతో కలిసి ఈ రహదారిలో వాగువద్ద బారీకేడ్లు ఏర్పాటుచేసి రాకపోకలు నిలిపివేశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ వెంకటేష్ మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయన్నారు. వరదనీటి ఉధృతి నేపథ్యంలో వాహనదారులు ప్రమాదకర ప్రయాణాలు చేయవద్దని,వరదనీటిలో ప్రజలు చేపల వేటకు వెళ్ళవద్దని సూచించారు. అంతేగాకుండ యువత సోషల్‌మీడియా సెల్ఫీలు, రీల్స్ కొరకు వాగు వద్దకు వెళ్ళొదన్నారు. అదేవిధంగా వ్యవసాయపొలాలకు వెళ్ళే రైతులు, కూలీలు వరదనీటి తో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ మేడిగడ్డ–శంకర్‌కొండ గ్రామపంచాయతిల మధ్య కత్వ వాగుపై వంతెన నిర్మాణం అసంపూర్తిగా ఉండడం మూలంగా ప్రతియేటా వర్షాకాలంలో తమకు ఇబ్బందులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వంతెన నిర్మాణం పూర్తిచేసేలా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవచూపాలని వారు కోరారు. వాగువద్ద పోలీసులు బారీకేడ్లు ఏర్పాటుచేసిన సమయంలో ఎస్.ఐ వెంకటేష్‌తో






పాటు ఏ.ఎస్.ఐ బాల్ రెడ్డి, కానిస్టేబుళ్ళు ప్రవీణ్, ఇబ్రహీం, మల్లేష్, శివకుమార్, గిరిజన సంఘాల నాయకులు విజయ్ రాథోడ్, సురేష్., భాస్కర్, సిద్దు, రాజ్‌కుమార్ తదితరులున్నారు.

## మరో రెండు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

★మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 01):కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలందరూ మరో రెండు రోజులు అప్రమత్తంగా ఉండాలని మాజీ శాసనసభ్యులు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్, మీర్పేట్ నియోజకవర్గ ప్రజలందరూ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి కోరారు. ఆదివారం నాడు ఆయన పత్రికలకు ఓ ప్రకటన విడుదల చేస్తూ లోతట్టు ముంపు ప్రాంతాల్లో నివసించే కాలనీవాసులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తన కార్యాలయ సిబ్బంది అధికారులను సంప్రదించాలని భారీ వర్షం సూచన వల్ల ప్రజలు ఇళ్లల్లోనే ఉండాలని కోరారు. భారీ వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన వెంటనే పి ఏ దేవానంద్ (9391019125)జి. హనుమంతరావు పి ఎస్(9849346136)వెంకటేష్ యాదవ్(9848978332)రవీందర్ పి ఏ (9989678143) సంప్రదించగలరని లక్ష్మారెడ్డి కోరారు.

## గుండెపోటుతో మాజీ సర్పంచ్ మల్లేష్ మృతి

- ఆయన సేవలు మర్చిపోలేని - కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్



యాచారం మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 01): మండల పరిధి లో మల్కిజ్ గూడ గ్రామానికి చెందిన వరి కుప్పల మల్లేశ గుండె పోటుతో ఆది వారం మరణిం చాడు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మల్కిజ్ గూడ తొలి సర్పంచ్ గా ఐదు సంవత్సరాలు సేవలు అందించారు. ఆయన గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా చొరవ తీసుకుని గ్రామ అభివృద్ధి కోసం తోడ్పడ్డాడు. కాంగ్రెస్ పార్టీకి తీరని లోటుగా నేతలు గుర్తు చేసుకున్నారు. ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆలంపల్లి ప్రమీల, గుండెలి మల్లేష్, గడల రాజు, చీర యాదమ్మ, చీర శేఖర్, లిక్కి సరిత రంగారెడ్డి, మాజీ ఎంపిటిసి దేరంగుల శారద శంకర్, మాజీ వార్డు సభ్యులు బోడ అబ్బయ్య, ప్రవీణ్ రెడ్డి ,వి సాయిబాబు, డబల్య, వి యాదయ్య, కొల్లం రాజిరెడ్డి, విక్రమ్, డి స్వామి, డి రవి, సత్తయ్య, కారోబార్ జగన్, మాజీ కారోబార్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ వ్యాప్తంగా ఎడతెరిపి లేని వర్షం పొంగిన ఈసీ వాగు





శంషాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01) : గత రెండు రోజులుగా శంషాబాద్ వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా మండల వ్యాప్తంగా భారీ వర్షం కురుస్తోంది, దీంతో శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని కాముని చెరువు అలుగు పొంగి పొర్లుతూ ప్రవహింస్తుంది. శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని కాలనీలు నీటితో ప్రవహిస్తున్నాయి. రోడ్లన్ని బురదతో చిత్తడిగా మారాయి. శంషాబాద్ మండల పరిధిలోని ఎంటేరు వాగు–ఈసీ వాగులు ఉధృతంగా ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఈసీ పరివాహాక గ్రామాలైన సుల్తాపల్లి, కేబిదొడ్డి, మల్కారం, కవ్వగూడ, అమ్దాపూర్ గ్రామాల్లోని పంట పొలాలోకి నాలుగు ఫీట్ల మేర నీరు ప్రవహిస్తోంది దీంతో పొలాలో గులాభి, వరి, కూరగాయల పంటలు నీట మనిగాయి. రాబోయే 24 గంటలపాటు వర్షాలు కురుస్థాయని వాతావరణ శాఖ తెలుపడంతో రైతులు జాగ్రతలు తీసుకోవాలని అధికారులు సుచించారు. వర్షాల నేపథ్యంలో పాఠశాలలకు సెలవు ప్రటించడంతో పిల్లలు ఇంటికే పరిమితమయ్యారు. ప్రజలు అవసరమైనే బయటికి వెళ్లాలని అప్రమత్తంగా వుంటాలని అధికారులు సుచించారు.

## వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– బీజేఎంపీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తలారి ప్రేమ్‌కుమార్



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01) : ఎడ తె రిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తలారి ప్రేమ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ.. గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అవసరమైతేనే ఇళ్లల్లో నుంచి బయటకు రావాలని పిలుపునిచ్చారు.


## వర్షాల నేపథ్యంలో అవసరమైతేనే బయటకు రావాలి

– కాంగ్రెస్ నాయకుడు అంకం శ్రీనివాస్



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01) : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జాగ్రత్త వహించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వీవర్ సెల్ ప్రధాన కార్యదర్శి, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీసీ సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయని అన్నారు. రోడ్లపై వచ్చే ప్రజలు చాలా జాగ్రత్తలు పాటించాలన్నారు. అవసరమైతేనే బయటకు రావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో అత్యవసర సేవలను ఏర్పాటు చేసిందని తెలిపారు.

## వర్షపు నీటి గుంటలో పడి బాలుడి మృతి



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01) : వర్షపు నీటి గుండలో పడి బాలుడు మృతి చెందిన సంఘటన షాద్‌నగర్ పట్టణంలో చోటుచేసుకుంది. ఆదివారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్ రాష్ట్రానికి చెందిన మహమ్మద్ వాచ్‌మెన్‌గా పని చేస్తూ భార్య, పిల్లలతో కలిసి షాద్‌నగర్ పట్టణంలో నివాసం ఉంటున్నాడు. కుమారుడు ఆరీఫ్ మన్సూర్(13) ఇంటి ప్రక్కనే నోబుల్ పార్కులో ఆడుకుంటూ..ఆడుకుంటూ నీటి గుంటతో పడిపోయి మృత్యువాత పడ్డాడు. గమనించిన బాలుడి తల్లి నీట మునిగిన బాలుడిని బయటకుతీసి వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. కళ్లముందే కుమారుడు విగతజీవిగా కనిపించడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. కురుస్తున్న వర్షాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్ 9 మంది పై కే సు నమోదు

కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 01): కందుకూరు మండలం పెద్దమ్మతండా సమీపంలోని ఓ వ్యవసాయ క్షేత్రం వద్ద పశువుల కొట్టంలో పేకాట ఆడుతున్న 9 మందిని ఎస్ఓటీ అధికారులు, కందుకూరు పోలీసులు సంయుక్తంగా అదుపులోకి తీసుకుని కేసునమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కె.సీతారాం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం అర్ధరాత్రి 12 గంటలకు ఎస్.ఐ సైదులు అతని బృందం వెళ్లి చూడగా మూడు ముక్కల ఆట ఆడుచున్నారని, దాడి చేసి పేకాట ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి రూ. 73,490/ రూపాయల నగదు, 9 సెల్‌పోన్లు, 2 సెట్ల పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.



అలుగు పారుతున్న ఇప్పాయిపల్లి చెరువు.



వరదతో నిండిపోయిన వరి పొలం.



కుల్కచర్లలో ఇంటి నుండి బయటకి రావడానికి వీలు లేకుండా ఏర్పడిన వరద నీరు.

# ఎడతెరిపి లేని వాన

## చెరువులను తలపిస్తున్న రోడ్లు,పంట పొలాలు , ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు

ఎడతెరిపిలేని వర్షంతో పొలాలు నీట మునిగాయి. ప్రధాన రహదారులే కాదు వీధుల్లో సైతం వర్షపు నీరు ప్రవహించడంతో వాగులు, కాలువలు నిండు కుండాలా దర్శనమిస్తున్నాయి.ఏడ తెరుపు లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా కనీసం ఇంటి నుంచి బయటికి వచ్చే పరిస్థితి లేక ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. బంగాళాఖాతం లో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండం గా మారడంతో మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.ఎడతెరిపు లేకుండా కురుస్తున్న వర్షానికి ఈదురు గాలులు తోడయ్యాయి. గురువారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షానికి మండలంలో పలు గ్రామాల ప్రజలకు రాకపోకలు ఇబ్బందులు గురయ్యారు. రహదారులు సహా రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. వర్షం కారణంగా వరి,పత్తి,కంది, పంటలు నాశనం అయ్యాయి. పంటల కు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

**★ ఎటు చూసినా నీరే...**

కుండ పోతా వర్షంనికి మండలలో గ్రామాలు లోతట్టు ప్రాంతాలు కాలనీలోకి వర్షపు నీరు చేరింది. ఎటు చూసినా వర్షం నీటి తో నిండిన ప్రాంతాలే దర్శనమిస్తున్నాయి. ఫుల్ మామిడి నుంచి లింగంపల్లి వెళ్లే రహదారి , గొల్లగూడ, ఎల్లకొండ నుంచి ముబారక్ పూర్ వెళ్లే రహదారి గంగ్యాండ నుండి శంకరపల్లి వెళ్లే రహదారి గ్రామాలకు వెళ్లే రహదారులు అస్తవ్యస్తంగా తయారయ్యాయి.

**★ పొంచి ఉన్న ముప్పు....**

భారీ వర్షాలతో ప్రజా ఆరోగ్యానికి ముప్పు పొంచి ఉంది. మురుగునీరు రహదారులను లోవర్షం నీరు కలసి పోవడతో ప్రజలు ఆరోగ్యానికి ముప్పు పొంచి ఉంది. అని గ్రామాల ప్రజలు వాపోతున్నారు..

**★ కన్నెత్తి చూడని అధికారులు..**


వర్షపు నీటితో నిండిపోయి డ్రైనేజీలు ఉప్పొంగి ప్రవహిస్తూ రహదారులను ముంచేత్తిన అధికారులు కన్నెత్తి చూడని పరిస్థితి నెలకొంది. అసలే వ్యాధులు విష జ్వరాలతో అల్లాడుతున్న పరిస్థితుల్లో డ్రైనేజీ మురుగు వర్షపు నీటితో కలిసి మురుగు నీరు పొంగిపోర్లుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఏడ తెరుపు లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా పోలీస్ అధికారులు ప్రజా ప్రతినిధులు కురుస్తున్న వర్షాల దృష్ట ప్రజలు ఎవరు బయటికి రావద్దు అని అవసరమైతే తప్ప మరియు పారుతున్న వాగుల దగ్గర గాని కరెంటు పోల్స్ దగ్గర గాని వెళ్లకూడదని ప్రజలకు సూచనలు చేస్తున్నారు.



ఉదృతంగా ప్రవాహిస్తున్న మూసీ వాగు.



గౌతపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లోకి వరద నీరు పడివున్న దృశ్యం



నీటి మునిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న దృశ్యం.



నవాబ్ పేట్ గేట్ వనంపల్లి దెగ్గర నూతనంగా నిర్మించిన బ్రిడ్జి దగ్గర భారీ వర్షానికి కొట్టుకపోయిన మట్టి.



వరద నీటిలో కంది, పత్తి, పంట నీటిలో మునిగిన దృశ్యం (అల్లాపూర్)



అల్లాపూర్ వాగులో లారీ బోల్తాపడ్డ దృశ్యం



మహంతీపూర్‌లో వర్షానికి కూలి పోయిన ఇల్లు



అల్లాపూర్ అయినెల్లి వాగి పొంగిపోవడంతో ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిన దృశ్యం



బొంరాస్‌పేట్ పెద్ద చెరువుకు మరమ్మతులు చేయిస్తున్న యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు





ఇళ్ల మధ్యలో నీరు.



అంతారం తాండ పంచాయతీలో కూలిన ఇల్లు



మత్తడి దుంకుతున్న కాకరవాణి ప్రాజెక్టు

# భారీ వర్షాల నేపథ్యంలో వరద ఉధృతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 1): భారీ వర్షాల నేపథ్యంలో కల్వర్టుల దగ్గర వరద ఉధృతిని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి పరిశీలించారు. ఆదివారం కొడంగల్ పట్టణంలో ఆర్అండ్‌బీ, మున్సిపల్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో కలిసి రోడ్లపై నిలిచిన వరద నీటిని క్లియర్ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచనల మేరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు చెరువుల దగ్గరరికి వెళ్లరాదని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కొడంగల్ చెరువులో కలిసే నాలాలను, నస్కల్ వాగును, పర్సాపూర్ వెళ్లే వాగుల్లో వరద ఉధృతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, సీఐ శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్



కల్వర్టు దగ్గర వరద ఉధృతిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ

బలరాంనాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, కౌన్సిలర్ శంకర్‌నాయక్, ఆర్‌అండ్‌బీ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# వర్షాల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి

**● జిల్లాలో భారీ వర్షాల కారణంగా ఎవరికైనా అత్యవసరమైతే 100 డైల్ లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712670056కి సంప్రదించండి ● జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్(సెప్టెంబర్01): జిల్లాలో కురుస్తున్న వర్షాల పట్ల అధికారులు,ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పోలీస్ అధికారులు తమ తమ పోలీస్ స్టేషన్స్ ల పరిధిల్లో ఉన్న వాగులు, కుంటలు, చెరువులలో వరద నీటి ప్రవాహం పైన దృష్టి పెట్టాలని, రాబోయే రోజులలో మరింతగా భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున వాగులు, చెవుల దగ్గర మరింత పటిష్టంగా బందోబస్త నిర్వహించాలని, ముందు జాగ్రత్త చర్యలను మరింతగా పటిష్టం చేయాలనీ, రాకపోకలు జరగకుండా పొంగిపొర్లుతున్న వాగులు,నాళాలు ల దగ్గర రోడ్డులను బ్లాక్ చేయాలనీ, జిల్లాలో



ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు ఇతర శాఖల అధికారులు మరియు గ్రామాల పెద్దలతో కలసి పని చేయాలనీ, బందోబస్త విధులలో పాల్గొనే సిబ్బంది, అధికారులు రెయిన్ కోట్‌లను తప్పకుండా వినియోగించి తగు జాగ్రత్తలు పాటించాలాని తెలిపారు.

ప్రజలు ఎవ్వరుకూడా నీటి ప్రవాహం వేగంగా వెళ్తున్నా వాగులను, కాలువలను, రోడ్డులను దాటకుండా సంయమనం పాటించాలని, ఎవరికైనా ఏదైనా అత్యవసరం ఉన్నట్లు అయితే పోలీస్ అధికారులకు గాని,డైల్ 100 కి గాని, పోలీస్ కంట్రోల్ రూమ్ 8712670056 నెంబర్‌కు గాని లేదా ఇతర శాఖల అధికారులకు గాని తెలియజేయాలని, పాతబడిన ఇండ్లలో ఎవ్వరుకూడా ఉండవద్దు, వర్షాకాలనికి సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుని ప్రతిఒక్కరు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.

# పాల్మాకుల్ కస్తూర్బా గాంధీ పాటశాలలో మౌళిక సదుపాయాలు లేవు

**-ఎస్సీఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు చిల్కమర్రి నర్సింహా**



శంషాబాద్ పాల్మాకుల్ కస్తూర్బా గాంధీ పాఠశాలను తెలంగాణ ఎస్సీఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు చిల్కమర్రి నర్సింహా సందర్శించారు. మెన్న జరిగిన ఘటనపై విధ్యార్ధులతో చర్చించారు. ఘనకు బాధ్యులై సిబ్బందిని వెంటనే తొలగించాలని ప్రభూత్వానికి డిమాండ్ చేశారు. ఈ పాఠశాలలో 379 మంది విధ్యార్డులు చదువుతున్నారు. వారిసరిపడా మౌళిక సదుపాయాలకు కూడా నోచుకోలేరాఅని ఆయన ప్రశ్నించారు. విధ్యార్ధులకు పురుగుల బోజనం నీలచారుతో ఎలా వుంటారు. వారికి పోశకాహారం లేకుంటే ఎలా చదువుతారని ప్రశ్నిచారు. మంచి భోజం పట్టమని విధ్యార్ధులు అడిగితే కంట్లో కారం కొడుతారా ఇదెక్కడి దుస్థితి అని ఆయన ప్రభూత్వాన్ని ప్రశ్నించారు. నెలలో ఒక్క గుడ్డుకూడ పెట్టడం లేదని పిల్లలు కంటతడి పెట్టుకోవడం తెలంగాణ ప్రభూత్వానికి సిగ్గుచేటన్నారు. విధ్యార్ధులో భోజనం కోసం రోడ్డెక్కి ధర్నా చేయడమంటే ఈ కాంగ్రేస్ ప్రభూత్వానికి చూమ కదలికగా కూడా లేదన్నారు. విధ్యార్ధులను కులం పేరుతో దూశించిన సిబ్బందిపై ప్రప్రుత్వ పరంగా కఠిక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో గురుకులాల హాస్టళ్లకు నిధులు ఎలా కేటాయిస్తుంది అధఙకారులపై వారి పర్యవేక్షణ ఎవిధంగా వుందో అర్ధమౌతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను క్రమశిక్షణలో పెట్టి రాష్ట్రంలో హాస్టళలో చదువున్న ఎస్సీ,ఎస్టీ,బీసీ విధ్యార్ధులపై ప్రత్యేక దృష్టి సానరించి వెంటనే నిధులు కేటాయించి సమస్యలు పూర్తిగా పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ప్రభూత్వానికి డిమాండ్ చేశారు.

# భారీ వర్షాల నేపథ్యంలో వివిధ రహదారుల మూసివేత

**● పొంగిపొర్లుతున్న వాగులతో ప్రమాదాలు జరుగకుండ రహదారులు మూసివేత ● భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా వుండాలి : నందిగామ సి.ఐ ప్రసాద్**



నందిగామ-నర్సప్పగూడ రహదారిలో రాకపోకలు నిలిపివేస్తున్న పోలీసులు



నందిగామ- వీర్లపల్లి రహదారిపై కంపచెట్లతో రాకపోకలు నిలిపివేసిన సి.ఐ

నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01): నందిగామ మండల వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు, వంపులు పొంగిపొర్లు తుండడంతో పోలీసులు ముందస్తుగా జాగ్రత్తలు పాటించి మండలంలోని వివిధ గ్రామాల రహదారులను మూసివేశారు. ఈ సందర్భంగా నందిగామ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి. ప్రసాద్, ఎస్.ఐ గోపాలకృష్ణల నేతృత్వంలోని పోలీసులు నందిగామ నుండి అప్పరెడ్డిగూడకు వెళ్లే రహదారి, అదేవిధంగా నందిగామ నుండి వీర్లపల్లికి వెళ్లే రహదారితో పాటు నందిగామ నుండి నర్సప్పగూడ గ్రామానికి వెళ్ళే రహదారిపై వాహనాల రాకపోకలను నిలువరిస్తూ భారీకేడ్లు, ముళ్ళకంపను ఏర్పాటు చేసి రహదారులను మూసివేశారు. ఈ సందర్భంగా సి.ఐ ప్రసాద్ మాట్లాడుతూ రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. తడి చేతులతో విద్యుత్ వైర్లు, స్తంభాలను తాకరాదని, చిన్నారులు, మూగజీవాలను సైతం విద్యుత్ స్థంభాలు, వైర్ల దరిదాపుల్లోకి వెళ్ళకుండ జాగ్రత్తలు పాటించాలని కోరారు. అదేవిధంగా శిథిలావస్థకు చేరిన నివాసాలలో నివసించకుండ ప్రజలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. రైతులు పంట పొలాల వద్ద కరెంటు మోటార్లు ఆన్ చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని సి.ఐ ప్రసాద్ కోరారు. వర్షాలతో రహదారు లన్నీ జలమయమై నేపథ్యంలో ప్రజలు, వాహనదారులు ప్రమాదకర ప్రయాణాలు సాగించకుండా సురక్షితంగా ఉండి పోలీసులకు సహకరిం చాలని కోరారు.



**భారీ వర్షాలతో నందిగామ - అప్పారెడ్డిగూడ రహదారిలో రాకపోకలు బంద్**

# భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**● జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ ● జిల్లా కలెక్టరేట్‌లో టోల్ ఫ్రీ నం.9492409781 ● జిల్లాలోని మున్సిపల్ - ఎంపీడీఓ కార్యాలయాలలో కంట్రోల్ రూం ఏర్పాటు**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 01): భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి రాకూడదని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం తెలిపారు. శనివారం నుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ట్రాన్స్ఫార్మర్లకు కరెంటు స్తంభాలకు దూరంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో 9492409781 ఫోన్ నెంబర్‌తో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మున్సిపాలిటీ కార్యాలయాలలో, ఎంపీడీవో కార్యాలయాలలో కూడా కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు ఏవైనా సందేహాలు సమస్యలు ఉన్నట్లయితే ఈ నెంబర్లో సంప్రదించగలరని కలెక్టర్ జిల్లా ప్రజలకు సూచించారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**● ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు అందుబాటులో ఉంటూ అవసరమైన సహాయ చర్యలు చేపట్టండి ● చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**



నవాబ్‌పేట్,మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01): చేవెళ్ల నియోజకవర్గం వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నం దున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సూచించారు. వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ఎవ్వరు దగ్గరకు వెళ్ళకూడదని తెలిపారు. అదేవిధంగా చెరువులు పూర్తిగా నిండి అలుగులు పోస్తున్నందున ఎవ్వరు కూడా చెరువుల దగ్గరకు వెళ్ళకూడదన్నారు.కల్వర్టులు, బ్రిడ్జిల దగ్గరకు వెళ్ళవద్దు, దాటడానికి ప్రయత్నం చేయవద్దని సూచించారు.అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకండని, పాత ఇళ్లలో నివసిస్తున్న వారు తక్షణమే ఇంటిని విడిచి సమీపంలోని బంధువులు ఇంట్లో గాని, ప్రభుత్వ భవనాలు, పాఠశాలలో ఆశ్రయం పొందాలన్నారు.పాత గోడల దగ్గరకు వెళ్ళవద్దని,కరంటు స్తంభాలు, వైర్లను ముట్టుకోవద్దని తెలిపారు.ముఖ్యంగా చిన్న పిల్లలను ఇంట్లోనే ఉంచండి, బయటకు రానివ్వద్దన్నారు.రైతులు తమ పంట పొలాలలో, చేలలో నిల్వ ఉన్న వర్షపు నీటిని వెంటనే తొలగించుకోవాలన్నారు.ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.

# కాంగ్రెస్ 9నెలల పాలనతో ప్రజలు విసుగు చెందారు

**● సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరిన జల్ పల్లి ప్రజలు**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01):కాంగ్రెస్ పార్టీ తొమ్మిది నెలల పాలనతో జల్ పల్లి ప్రజలు విసిగిపోయారని మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు.ఆదివారం జల్ పల్లి మున్సిపాలిటీ 28వ వార్డ్ సాధత్ నగర్ కి చెందిన 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు జలపల్లి మున్సిపాలిటీ, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్, సయ్యద్ బదర్ ఆధ్వర్యంలో మీర్పేట్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండవలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఎమ్మెల్యే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి కుంటుపడిందనిబిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జల్ పల్లి మున్సిపాలిటి అభివృద్ధికి ప్రత్యేక నిధులు తెస్తే కాంగ్రెస్ పార్టీ ఆ నిధులు రాకుండ అభివృద్ధి జరుగకుండా అడ్డుకున్నరన్నారు.ప్రజలు ఇబ్బందుల పాలవుతున్న కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవడం లేదన్నారు. వీరి పాలనకు విసిగి జల్ పల్లి సాధత్ నగర్ కు చెందిన 50మందికాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ లో చేరారన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఫైసల్ ఖాన్,ఎండీ సలీం, అజీమ్ ఖాన్,అదర్ మోహివుద్దీన్,సైఫ్ ఖాన్, ముజమ్మిల్,ఫైసల్ ఖాన్ శేరియర్ అలీ,సల్మాన్ ఖాన్,మజీద్ ఖాన్,అదనాన్ ఖాన్,సయ్యద్ అలీ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల జేఏసీ సీపీఎస్ రద్దు కోసం నిరసన

● సీపీఎస్, యూపీఎస్ మాకొద్దు ● పాత పెన్షనే అమలు చేయాలని డిమాండ్ ● జిల్లా ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ బి.రవి ప్రకాష్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01)ః సీపీఎస్, యూపీఎస్ లు వద్దు ఓపీఎస్ నే అమలు చేయాలని మేడ్చల్ జిల్లా ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్, జిల్లా టి. ఎన్.జీ.వోల సంఘం అధ్యక్షులు బి.రవి ప్రకాష్ డిమాండ్ చేశారు. ఆదివారం సీ.పీ.ఎస్., యు.పి.ఎస్ లను నిరసిస్తూ మేడ్చల్ జిల్లా ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగులు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద పెన్షన్ విద్రోహ దినాన్ని పాటించారు. దేశవ్యాప్తంగా కంట్రిబ్యూటరి పెన్షన్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం యూనిఫైడ్ పెన్షన్ విధానాన్ని తీసుకువచ్చే ఆలోచన ఉద్యోగ సంఘాలు వ్యతిరేకంగా నిరసనను వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ బి. రవి ప్రకాష్ మాట్లాడుతూ, 2004 సెప్టెంబర్ 1కి ముందు న్న పాత పెన్షన్ విధానంలో ఉద్యోగి రిటైర్ అయినప్పుడు ఉన్న చివరి వేతనం (బేసిక్ ' డి.ఏ ) లో 50 శాతం పెన్షన్ రూపంలో ఉద్యోగికి చెల్లించే వారని, ఈ పెన్షన్ లో పెరిగిన డి.ఏ, పే రివిజన్ కి అనుగుణంగా సవరించే వారని, ఒక వేళ ఉద్యోగి మృతి చెందితే, ఉద్యోగి పొందుతున్న పెన్షన్ లో భాగస్వామికి ఏడు ఏళ్ళ పాటు లేదా 67 ఏళ్ళు వచ్చే వరకు 50 శాతం, తదుపరి 30 శాతం చెల్లించే వారన్నారు. సెప్టెంబర్ ఫస్ట్ 2004 తరువాత ఉద్యోగంలో చేరిన ప్రభుత్వ ఉద్యోగులకు సి.పి.ఎస్ వర్తిస్తున్నదని, (తరువాత ఇది ప్రైవేట్ ఉద్యోగులకి కూడా వర్తింప చేశారు) ఈ విధానంలో ఉద్యోగి మూలవేతనం ప్లస్ డి.ఏ నుంచి 10 శాతం మినహాయింపు చేసి, అంతే మొత్తం అనగా 10 శాతం ప్రభుత్వం కలిపి ఉద్యోగి ఎన్.పి.ఎస్ ఖాతాలో జమ చేస్తున్నారన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 14 శాతం కలుపుతున్నదన్నారు. ఈ సొమ్మును పి.ఎఫ్.ఆర్.డి.ఏ వివిధ పెన్షన్ ఫండ్, ఇతర సంస్థలలో పెట్టుబడులు పెడుతున్నదన్నారు. యు.పి.ఎస్ పైన , ఎన్ .పి.ఎస్ పైన దేశవ్యాప్తంగా ఆందోళనలు పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వము కొత్త పెన్షన్ విధానం యు.పి.ఎస్ ను తీసుకొచ్చిందనీ, ఈ విధానం ఫస్ట్ ఏప్రిల్ 2025 నుంచి కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల వర్తింప జేయచూస్తోం దన్నారు. దీనిని దేశవ్యాప్తంగా ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ, సీపిఎస్ వద్దు, యుపిఎస్ వద్దు – ఓపిఎస్ మాత్రమే కావాలని రవి ప్రకాష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీ.జి.ఓ. సంఘం జిల్లా అధ్యక్షుడు, జాయింట్ సెక్రటరీ వినోద్ కుమార్, కురుమూర్తి లు, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి, కోశాధికారి,ఉపాధ్యక్షులు బి, భరత్ కుమార్, గిరి కాంత్, శామ్యూల్ పాల్, టీయూటీఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, పిఆర్టీయూ నాయకులు జయసింహ రెడ్డి, ఆనంద్ రెడ్డిలు, ఎస్.టి.యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి..వెంకటేశ్వర్లు, సుధాకర్ రెడ్డిలు, ఉపాద్యాయ సంఘాల నాయకులు జయసింహ రెడ్డి, రామేశ్వర్ గౌడ్, సుధాకర్ రెడ్డి, ట్రెసా జిల్లా అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, కేంద్ర సంగం ఈ.సి మెంబర్ శశికాంత్, మేడ్చల్ యూనిట్ అధ్యక్షులు శ్రీనివాస్, తిరుమల ప్రసాద్ పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● కాంగ్రెస్ బ్లాక్ బి అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01)ఃభారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ బ్లాక్ బి అధ్యక్షుడు సూచించారు. నదులు, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ఎవ్వరు దగ్గరకు వెళ్ళకూడదని తెలిపారు. అదేవిధంగా చెరువులు పూర్తిగా నిండి అలుగులు పోస్తున్నందున ఎవ్వరు కూడా చెరువుల దగ్గరకు వెళ్ళకూడదన్నారు. కల్వర్టులు, బ్రిడ్జిల దగ్గరకు వెళ్ళవద్దు, దాటడానికి ప్రయత్నం చేయవద్దని తెలిపారు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదన్నారు. పాత ఇల్లలో నివసిస్తున్న వారు తక్షణమే ఇంటిని విడిచి సమీపంలోని ప్రభుత్వ భవనాలు, పాఠశాలలో ఆశ్రయం పొందాలని ఆయన సూచించారు. పాత గోడల దగ్గరకు వెళ్ళవద్దని, విద్యుత్ స్తంభాలు, వైర్లను ముట్టుకోవద్దని పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలను ఇంట్లోనే ఉంచండి, బయటకు రానివ్వద్దన్నారు. రైతులు తమ పంట పొలాలలో నిల్వ ఉన్న వర్షపు నీటిని వెంటనే తొలగించుకోవాలని తెలిపారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● కుల్కచర్ల తహసీల్దార్ మురళీధర్



కుల్కచర్ల,మేజర్న్యూస్ (సెప్టెంబర్ 01)ఃఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ మురళీధర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... భారీ వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు ఎవ్వరు కూడా వాగులు,చెరువుల వద్దకు వెళ్లవద్దని ఆయన అన్నారు. వాగులు, భారీ వర్షాలతో చెరువులు ఉదృతంగా ప్రవహిస్తుండడం తో కల్వర్టుల దగ్గర రోడ్డులను దాటే ప్రయత్నాలు చేయొద్దని ఆయన సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో ఇండ్లలో ప్రజలు ఎలక్ట్రానిక్ వస్తువులు ముట్టుకోరాదని, గ్రామాల్లోవిద్యుత్ స్థంబాలు తాకకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఆయన ప్రజలకు సూచించారు. వర్షాకాలంలో పిల్లలను రోడ్లపైకి వెళ్లకుండా చూసుకోవాలని,శిథిలావస్థలోఉన్న ఇండ్లలో ఎవరు ఉండకూడదని ఆయన ప్రజలకు సూచించారు.భారీ వర్షాల పట్ల అధికారులంద రూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆయన తెలిపారు.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం..

● ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



ఎల్ఓసి చెక్కును అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01)ః
సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేద కుటుంబాలకు వరం లాంటిదని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం చౌడాపూర్ మండల పరిధిలోని మందిపల్ గ్రామానికి చెందిన పల్నాటి పెంటయ్య అనారోగ్యంతో బాధపడటంతో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తను అందుబాటులో లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్పటి అశోక్ కుమార్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు చేతుల మీదగా వైద్య ఖర్చుల నిమిత్తం బాధిత కుటుంబానికి 2 లక్షల 25 వేల రూపాయల ఎల్ ఓసి చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాష్ట్రంలో ప్రాణపాయ స్థితిలో ఉన్న నిరుపేదల ప్రాణాలను కాపాడేందు తెలంగాణ సర్కార్ ఎంతగానో కృషి చేస్తుందన్నారు. స్థోమతలేక వివిధ అనారోగ్యాలతో బాధపడుతూ వైద్య సేవలకు నోచుకోని నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కార్పొరేట్ వైద్యం అందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్, మందిపల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బుచ్చయ్య, నాయకులు సంటి యాదయ్య, రాజు, కృష్ణయ్య, చిన్నయ్య, బుచ్చయ్య, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే పెద్ద వాగు బ్రిడ్జిని ఏర్పాటుకు కృషి

● పరిగి ఎమ్మెల్యే టీఆర్ఆర్



పరిగి పెద్ద వాగు ను పరిశీలిస్తున్న పరిగి ఎమ్మెల్యే టీఆర్ఆర్.

పరిగి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01)ః
పరిగి వికారాబాద్ వయా నస్కల్ మార్గం లో పరిగి సమీపంలో ఉన్న పెద్ద వాగు బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రాం మ్మోహన్ రెడ్డి అన్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఆదివారం ఉదయం పరిగి నుండి వికారాబాద్ వయా నస్కల్ రోడ్డు లో ఉన్న పెద్ద వాగు ఉదృతంగా ప్రవహించింది. దీంతో పరిగి వికారాబాద్ రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసులు అటువైపు ఎవ్వరూ వెళ్లకుండా భద్రత సిబ్బందిని ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న పరిగి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాల నుండి వర్షాలు పడినప్పుడల్లా పరిగి నుండి వికారాబాద్ వెళ్లాలంటే రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని నస్కల్ వాగు పరిష్కారం బ్రిడ్జ్ ఏర్పాటు విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు.అతి త్వరలోనే బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

## ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి


● ఎవరు బయటికి రావద్దు ● ఎస్ఐ మధుసూదన్ రెడ్డి



పూడూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01)ః గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని చన్గోముల్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని ప్రజలు, మత్స్యకారులు, రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు ఇనుప స్తంభాల దగ్గర చెట్ల కింద పాడుబడిన ఇండ్లలో ఉండరాదని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోతట్టు ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలన్నారు. చిన్నారులు వృద్ధులు ఇళ్లలోనే ఉండాలని సూచించారు పాత భవనాలలో నివసించేవారు కాళీ చేసి సురక్షిత ప్రాంతాల్లో ఉండాలన్నారు. వాగులు చెరువులు ఉదృతంగా ప్రవహిస్తున్న వేళ దాటే ప్రయత్నాలు చేయరాదని అన్నారు. ఎక్కడైనా సమస్యలు వస్తే వరద సహాయక చర్యలకు యువకులు సహకరించాలని కోరారు. ఆపదలో ఉంటే 100 కి కాల్ చేసి సహాయాన్ని పొందాలని తెలిపారు.

## ఘోర రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి

● ఎస్ఐ మధుసూదన్ రెడ్డి



మృతి చెందిన వ్యక్తి

పూడూర్మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01)ః హైదరాబాద్ బీజాపూర్–హైవేపై ఎదురెదురుగా వస్తున్న డీసీఎం, మహీంద్రా కారు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన వికారాబాద్ జిల్లా పూడురు మండల పరిధిలోని చిలాపూర్ గేట్ సమీపంలో చోటు చేసుకుంది స్థానికులు మరియు ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. చేతక్ ఆనందరావు లండేకర్ (25) మహా రాష్ట్రకు చెందిన వ్యక్తి పెద్ద పెద్ద ఉమ్మెంతాల్ గ్రామంలోని లోహిర్ ఫార్మ్ హౌస్ లో డ్రైవర్ గా పని చేస్తున్నాడు రోజు లాగానే జైలో నెంబర్ టీఎస్09 ఎఫ్ ఎఫ్ 3377 వాహనంలో పాలు,కూరగాయలు తీసుకొని హైదరాబాద్ కు వెళ్తుండగా కేశవరెడ్డి స్కూల్ మలుపు వద్ద ఎదురుగా వస్తున్న డీసీఎం నంబర్ జిఏ 05 టి 6654 వాహనం డ్రైవర్ అతివేగంతో వచ్చి టక్కరి ఇచ్చినట్లు తెలిపారు. డ్రైవర్ అజాగ్రత్త వల్ల తలకు, రెండు కాళ్లకు బలమైన రక్త గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు ఫామ్ హౌస్ మేనేజర్ అభిషేక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



ప్రమాదంలో నుజ్జు నుజ్జు అయిన వాహనం

# వాగుల వద్ద బందోబస్తు

● దగ్గరుండి పర్యవేక్షించిన ఎస్సై ఆనంద్ కుమార్
● వాగులు దాటకుండా చర్యలు



దోమ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 01)ః దోమ మండల పరిధిలోని గోడుగోనిపల్లి, పాలేపల్లి, దిర్సంపల్లి ,భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎస్ఐ ఎస్సై ఆనంద్ కుమార్,ఆధ్వర్యంలో దోమ మండలంలో ఉదృతంగా ప్రవహిస్తున్న వాగుల వద్ద బందోబస్తు నిర్వహిచారు. వాగులను సందర్శించి పరిశీలించారు. ఆయా వాగుల వద్ద వాహనాలు, ప్రజలు వాగులు దాటకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అటు వైపు, ఇటువైపు బారికేట్లను ఏర్పాటు చేయించారు.సందర్భంగా ఎస్ఐ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాగులు, చెరువుల వద్దకు రావద్దని అన్నారు. వాగులు, చెరువులు ఉదృతంగా ప్రవహిస్తుండడంతో వాటిని దాటే ప్రయత్నాలు చేయొద్దని హెచ్చరించారు. అదేవిధంగా గ్రామాల్లో ఇండ్లలో ప్రజలు ఎలక్ట్రానిక్ వస్తువులు, విద్యుత్ స్థంబాలు తాకకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ నర్సింలు,పోలీస్ సిబ్బంది నర్సింలు,రాజు, తదితరులు ఉన్నారు.

# భారీ వర్షాలతో చెరువులు, కుంటలు, వాగుల్లో వరద నీటి ప్రవాహం



కొడంగల్: గాంధీనగర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో చేరిన వరద నీరు



కొడంగల్: బాలాజీ నగర్‌లో ఇళ్లలోకి చేరిన వరద నీరు



గుండ్లకుంట మార్గంలో రోడ్డుపై నుంచి ప్రవహిస్తున్న వరద నీరు

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 1): ఎడతెరిపి లేని భారీ వర్షాలతో చెరువులు, కుంటలు, వాగులు వరద నీటితో ప్రవహించాయి. కొడంగల్ మండలంలోని వాగులు, చెరువులు, కుంటల్లో వరద నీరు భారీగా చేరడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొడంగల్ పట్టణ శివారులో పాత కొడంగల్‌కు వెళ్లే పాటు కాల్వ తెగిపోవడంతో వరద నీరు భారీగా ప్రవహించింది. కొడంగల్-తాండూర్ ప్రధాన రహదారిలో కల్వర్టు తెగిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పంట పొలాల్లో వరద నీరు చేరడంతో నష్టానికి దారి తీసింది. గుండ్లకుంట గ్రామానికి వెళ్లే మార్గంలో రోడ్డుపై నుంచి వరద నీరు భారీగా ప్రవహించింది. భారీ వర్షం కారణంగా కొడంగల్ పట్టణంలోని బాలాజీనగర్, కుమ్మరి వీధుల్లో ఇళ్లలోకి వరద నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొడంగల్ పట్టణంలోని గాంధీనగర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలోకి వరద నీరు చేరడంతో చెరువును తలపించింది. కొడంగల్ మండలంలోని ఉడిమేశ్వరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో చెదురు బావి దగ్గర జక్కెపల్లి మల్కమ్మ ఇంట్లోకి వరద నీరు ప్రవహించడంతో కుటుంబ సభ్యులు ఇబ్బందులకు గురయ్యారు.



కొడంగల్-కోస్గి మార్గంలో భారీ వర్షానికి కొట్టుకుపోయిన రోడ్డు

# తాండూరులో ఘనంగా జరుపుకున్న కౌన్సిలర్ విజయ దేవి జన్మదిన వేడుకలు

- పెద్ద ఎత్తున విషెస్ చెప్పిన నేతలు
- వేడుకల్లో పాల్గొన్న ఆర్బిఓఎల్ సీఈఓ శ్రీనివాస్ రెడ్డి



విజయదేవి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నేతలు.

తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01)ః తాండూరు మున్సిపల్ కౌన్సిలర్ మరియు రిటైర్డ్ లెక్చరర్ ఐన శ్రీమతి విజయ దేవి జన్మదిన వేడుకలను ఆదివారం నాడు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలను బంధుమిత్రుల తోపాటు స్నేహితులు, వివిధ పార్టీలకు చెందిన నేతల మధ్య వేడుకలను జరుపుకున్నారు. ముక్యంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేత ఆర్బిఓఎల్ సీఈఓ ఐన శ్రీనివాస్ రెడ్డి పలువురు నేతలతో హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. విజయదేవి రంగారావు లను శాలువలతో ఘనంగా సన్మానించారు. విజయదేవి చేత కేక్ కట్ చేయించి విషెస్ తెలిపారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి విజయదేవి ధన్యవాదాలు తెలిపారు. ఈ వేడుకల్లో శ్రీనివాస్ రెడ్డి తోపాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన బంటు వేణుగోపాల్, పటేల్ కిరణ్ కుమార్,వి కాస్ జోషి, బాతుల నగేష్,తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి

- ఓపిఎస్‌ను అమలు చేయాలి
- అమరవీర స్తూపం వద్ద నిరసన తెలిపిన పిఆర్‌టియు నేతలు

కీసర, మేజర్ న్యూస్(సెప్టెంబర్,1): సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని పి ఆర్ టి యు తెలంగాణ జిల్లా అధ్యక్షులు వై. రామేశ్వర్ గౌడ్ డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా ఆర్ టి యు తెలంగాణ మేడ్చల్ జిల్లా శాఖ వారు కీసర మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి, నల్లటి దుస్తులు, నల్ల గోడుగులతో వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ...... పెన్షన్ లేకుండా చేస్తున్న సీపీస్ అనే మహమ్మారి అంతం ఎంతో దూరంలో లేదు అన్నారు. కొత్తగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన యుపిఎస్ కూడా అంగీకరించేది లేదని వెంటనే ఓపిఎస్ ను అమలు చేయాలని ఖరాఖండిగా తేల్చి చెప్పారు. ఇక ముందు టిజిఈ జెఎసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం ఉధృతం చేసి ఓపిఎస్ సాధనలో ముందుంటామనీ తెలిపారు. తదనంతరం కలక్టరేట్‌లో టిజి ఈ జెఎసి ఆధ్వర్యంలో తలపెట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొనడానికి పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. కలక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు సుభాష్, షామిర్పేట్ అధ్యక్షులు మహేష్, ప్రధాన కార్యదర్శి గోపాల్, బాచుపల్లి అధ్యక్షులు పర్మగల్ల నర్సింహులు,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ రెడ్డి, కీసర మండల అధ్యక్షులు చీర యాదగిరి, జిల్లా బాధ్యులు రవీందర్ రెడ్డి, మండల బాధ్యులు శ్రీనివాస్, సుధాకర్, రాఘవ, నాయకులు రామచంద్రయ్య, భిక్షపతి, గోపాల్, కల్పన, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్



కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 1): భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్ కుమార్ అన్నారు. రాబోయే రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో కొడంగల్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పురాతన ఇళ్లలో ఉంటున్న వారు సురక్షితమైన ప్రదేశాల్లో ఉండటం శ్రేయస్కరం అన్నారు. అదే విధంగా భారీ వర్షాలకు వాగులు, చెరువులు, కుంటలు పొంగిపొర్లే అవకాశం ఉందని ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రావాలని, చెరువులు, వాగులు దాటే సాహసం చేయడం ప్రమాదాలకు దారి తీస్తుందన్నారు.

# పెద్దె చెరువు తూముకు మరమతులు



దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01)ః
దోమ మండల పరిధిలోని ఐనాపూరు గ్రామ పెద్ద చెరువు చిన్న తూమ్ దెగ్గర గండి పడి గత నాలుగు సంవత్సరాల నుండి నీరు వృధాగా పోతున్నాయని గ్రామ రైతులు ఐనాపూర్ గ్రామ సమాజ సేవకుడు భాస్కర్ గౌడ్‌కి తెలుపగా వేంబాడే స్పందించి సొంత డబ్బులతో జెసిబి ద్వారా తుము ద్వారా వస్తున్న నీరు వెళ్లకుండా మట్టి వేయడము ద్వారా గ్రామ గ్రామస్తులు రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాలుగోన్నారు.

# హైడ్రాను జాతీయ మాలమహానాడు స్వాగతిస్తుంది

సైఫాబాద్ /మేజర్ న్యూస్ : హైడ్రాను జాతీయ మాలమహానాడు స్వాగతిస్తున్నదని జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీ కృష్ణ స్వగటించారు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన హైడ్రా సంస్థ చేస్తున్న పనులను ఒక సామాజిక స్పృహ కలిగిన సంస్థగా మాల మహనాడు మద్దతునిస్తున్నదని పబ్బతి శ్రీకృష్ణ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ అధికారులను తప్పుదోవ పట్టించి, హైదరాబాద్ నగరంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల పరిధిలోని వందల సంఖ్యల్లోని ఎకరాల్లోని చెరువులు కుంటలు మాయమయిపోయి వర్షాలొస్తే ప్రజలు ప్రాణాలను అరచేతిలో పట్టుకుని బతికే దుస్తితికి కారణమైన భూ బకాసురుల నుండి చెరువులను,అలాగే పేద ప్రజలను రక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని కృష్ణ విజ్ఞప్తి చేసారు. కొన్నిచోట్ల మాత్రమే హైడ్రా దాడులు జరిపి మిగిలిన ఆక్రమణలను తొలగించకుండా రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేస్తే మాత్రం రాష్ట్ర ప్రభుత్వం అపకీర్తిని మూటకట్టుకుంటుందని, చెరువులు, కుంటలను ఆక్రమమించిన వారెవరైనా రాజకీయాలకు అతీతంగా, హైడ్రా అధికారుల పని తీరు ఉండాలని కోరుకుంటుంన్నామని ఆయన అన్నారు. తక్కువ ధరకే స్థలాలు వచ్చాయని కొని మోసపోయిన వారికి తగిన రక్షణ కల్పించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వం తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరుతున్నామని ఆయన స్పష్టం చేశారు.

# గౌడుగొని పల్లి వాగును సందర్శించిన ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి

- వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన



దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01)ః
దోమ మండల పరిధిలోని గొడుగొని పల్లి వాగును, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పరిశీలించారు. గొడుగొను పల్లి వాగు రోడ్డుపై నుంచి ప్రవహించడంతో పరిగి-రాఘవపూర్-మహబూబ్నగర్ మార్గలకు రాకపోకలు పూర్తిగా నిలిచి పోయాయి. దోమ-పాలేపల్లి గ్రామల మీదుగా రాకపోకలు సాగించాలని ఎమ్మెల్యే ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎలాంటి సమస్య రాకుండా నీటి ప్రవాహం వద్ద పోలీసు అధికారులను, గ్రామపంచాయతీ సిబ్బందిని ఉంచామన్నారు. అవసరమైతే తప్ప ఇళ్లలో నుంచి బయటకు రాకూడదని, ముఖ్యంగా వాహనదారులు, రైతులు, ప్రయాణికులు నిర్లక్ష్యంగా వ్యవహరించ రాదని అన్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, ముట్టుకోకుండా ఉండాలన్నారు.